మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 27.03.2026 | సంపుటి : 01 | సంచిక : 80 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 27.03.2026 | Volume : 01 | Issue : 80 | Pages : 08 | Cost : 2/- |





## గత ప్రభుత్వం బకాయిలు
# కడుతున్నాం

### - ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

**ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం**

**విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం**

**సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు**

**అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం**

**అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,మార్చి 26 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం

మిగతా2లో...




## పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

**మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా..**

**దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా..?**

**సభలో బిఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి**



## నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

**పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్**

**న్యూఢిల్లీ,మార్చి 26 :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం

మిగతా2లో...

## కడియం , సంజయ్‌లపై
# విచారణ




## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

**- అలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి**

**- త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక**






# ఏపీలో ఘోర ప్రమాదం



**మార్కాపురం జిల్లాలో టిప్పర్- ట్రావెల్స్ బస్సు ఢీ**

**బస్సులో చెలరేగిన మంటలు**

**14 మంది సజీవదహనం**

**15 మంది ప్రయాణికులకు గాయాలు..**

**మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి క్షతగాత్రుల తరలింపు - బస్సు హరేకృష్ణ ప్రయివేటు ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తింపు**

**- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం : ఏపీ సీఎం ఆదేశం**

**మార్కాపురం,మార్చి 26:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో గురువారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయివేట్ ట్రావెల్స్‌కు చెం దిన బస్సు మూలమలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో క్షణాల్లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 14మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన బస్సు హరేకృష్ణ ప్రయివేటు ట్రావెల్స్ బస్సుగా గుర్తించారు.ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు

మిగతా2లో...

## నేడు శ్రీరామనవమి వేడుక

**● నగరంలో శోభాయత్రకు భారీగా ఏర్పాట్లు ● యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు**



**హైదరాబాద్,మార్చి 26 :**శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది.

మిగతా2లో...

## కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి
# ఫండ్స్ పెరగాలి

**● ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి**

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం**



**హైదరాబాద్,మార్చి 26 :** తెలంగాణలో కంపెనీ లు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్

మిగతా2లో...

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో
# ఇంటిగ్రేటెడ్ భూభారతి

**సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు**

**ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం**

**ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్,మార్చి 26 :** తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,

మిగతా2లో...



## ఆరోగ్యశ్రీపై అబద్ధాలు
# చెప్పే ప్రయత్నం

**మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు**

**మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,మార్చి 26 :** రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై

మిగతా2లో...

## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

**● శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ ● పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు**



**హైదరాబాద్, 26 :** శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శు క్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో

మిగతా2లో...

# ఏపీలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. మార్కాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల నుంచి ఏపీలోని మార్కాపురం జిల్లా పామూరుకు వస్తున్న హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రయివేటు బస్సు రాయవరం సమీపంలోని పలకల క్వారీ వద్ద మలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు, టిప్పర్ ఇంజన్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సులో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన 10మంది ప్రయాణికులు వెంటనే బస్సు దిగిపోయారు. మరికొందరు దిగే ప్రయత్నం చేస్తుండగానే దట్టమైన పొగ అలుముకోవడంతో బస్సులోనే 14 మంది సజీవ దహనమయ్యారు. 15 మందికి గాయాల య్యాయి. ఘటనాస్థలిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి పరామర్శించారు. రిమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను కలిసి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. **బస్సు కండీషన్ సరిగాలేకనే..** బస్సు కండీషన్ సరిగా లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. ఇదే విషయాన్ని బస్సు డ్రైవర్‌తో మాట్లాడినట్టు చెబుతున్నారు. ప్రమాదానికి ముందు బస్సును యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేపట్టారని అన్నారు. ఇదిలా ఉండగా ప్రమాద సమయంలో బస్సు స్టీరింగ్ స్ట్రక్ అయ్యినట్టు బస్సు డ్రైవర్ చెబుతున్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. **మృతులకు రూ.5 లక్షల పరిహారం** మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ఏపీ క్యాబినెట్ భేటీలో చర్చ జరిగింది. మృతులకు ఏపీ మంత్రులు సంతాపం తెలిపి, బాధిత కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. అదే విధంగా బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని మంత్రులు, అధికారులకు సూచించారు. **బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి ఏపీ అధికారులతో మాట్లాడాలని సీఎస్‌కు ఆదేశం** ఏపీలోని మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందడం.. కొందరికి తీవ్ర గాయాలవడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బస్సు నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న నేపథ్యంలో ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. మృతి చెందిన, గాయపడిన వారి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని తెలిపారు. సీఎం ఆదేశాలతో ఏపీ సీఎస్‌తో సీఎస్ రామకృష్ణారావు మాట్లాడారు.

# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

**హైదరాబాద్,మార్చి 26 :**బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్- డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు.తద్వారా రాష్ట్రంలో భూవి వాదాలకు పరిష్కారం లభిస్తుంద న్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమా చారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవల తోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సం బంధిత అధికా రుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యుటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ ప్రక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు.

# లోక్‌భవన్‌లో మహాస్టమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

**వాషింగ్టన్,మార్చి 26 :** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది. ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.

# నేడు శ్రీరామనవమి వేడుక

(మొదటి పేజీ తరువాయి)

ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

మరిన్ని తెలంగాణలో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్,సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓప్రత్యేక కార్యదర్శి, సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు.

# కడియం , సంజయ్‌లపై విచారణ

**హైదరాబాద్,మార్చి 26 :**పార్టీ మారలేదని పేర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌ల వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల కడియం శ్రీహరి, సంజయ్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. కడియం శ్రీహరి, సంజయ్‌లకు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, కోర్టు విచారణపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

# ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# 100% పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలి...

**● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 26:**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష మాట్లాడుతూ ఏప్రిల్ 2న గ్రామ సభ నిర్వహణకు చర్యలు పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ గ్రామాలలో 100% పన్ను వసూళ్ల పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి నిర్మాణం యొక్క అసెస్మెంట్ 100% పూర్తి చేయాలని, ప్రతి ఇంటి నుంచి ఆస్తి పన్ను తప్పనిసరిగా వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో అక్రమ నిర్మాణాలు జర్గకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.మండల కేంద్రాలలో ఉన్న వ్యాపార సంస్థల యొక్క సంపూర్ణ వివరాలు దగ్గర అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రైస్ మిల్లర్లు, ఇతర వాణిజ్య కార్యక్రమాలను మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆర్టిసి బస్ స్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు , వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు కూడా పన్ను చెల్లించాల్సి ఉంటుందని, పెండింగ్ ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా డిమాండ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో అక్రమ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయాలని లేని పక్షంలో తొలగించాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా రెగ్యులర్ పారిశుధ్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో ఖాళీ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, మద్యం షాపుల వద్ద చెత్త ఉంటే భారీ స్థాయిలో జరిమానాలు విధించి సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామ సభ కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి, గ్రామ సభ లో ప్రభుత్వం గత 2 సంవత్సరాలుగా అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలు, గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను, ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ సభ కార్యక్రమం పై ముందస్తుగానే ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ 16 న మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజలకు స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ, వ్యవసాయ యాంత్రీకరణ, వివిధ శాఖలలో ఏమైనా ఆస్తుల పంపిణీ ఉంటే ఆరోజు పెట్టుకోవాలని, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**● జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత.కుంచాల**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 26:**పెద్దపల్లి : పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత కోరారు. బుధవారం తన ఛాంబర్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ భవానితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు. ఈ నెల 28న న్యాయస్థాన ప్రాంగణంలో లోక్అదాలత్ జరుగుతుందని తెలిపారు. రాజీ పద్దతిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే, చెల్లించిన కోర్టు రుసుము, కోర్టు ఫీజు తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు,రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు. రాజీ మార్గం రాజమార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. ప్రజలు తమ సమస్యలను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు

# సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు

**● డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు గంప ప్రసాద్ కు సన్మానం**





**ప్రజావాణి మార్చ్ : 26కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**కామారెడ్డి రక్తదాత సమూహం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన గంప ప్రసాద్ ను రక్తదాతల సమూహ సభ్యులు సన్మానించి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,అధ్యక్షులు జమీల్ అహ్మద్ లు మాట్లాడుతూ సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు వస్తుందని,కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడిగా గంప ప్రసాద్ ఎన్నో రక్తదాన సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని,వ్యక్తిగతంగా 25 సార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరాల ను విజయవంతం చేయడం కోసం పనిచేయడం జరిగిందని, సామాజిక సేవ చేస్తున్న వ్యక్తులకు రాజకీయ పదవులు రావడం అభినందనీయమని దీనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తాను.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,పర్స వెంకటరమణ, సలహాదారులు జాలిగామ శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది.

## బిబిపేట మండలంలో తిమ్మయ్య సుశీల నారాయణ రెడ్డి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైనర్లపై జరుగు నేరాలు ప్రేమలు మోసాలు సైబరు నేరాలు,వేసవి కాలంలో తీసుకోవలిసిన జాగ్రత్తలు వివిధ సామజిక అంశములపై అవగాహన కార్యక్రమం





**ప్రజావాణి మార్చ్ :26 కామారెడ్డి జిల్లా ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ .ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్. ఆదేశానుసారం బీబీపేట సబ్-ఇన్స్పెక్టర్ .విజయ్ సార్ చూచన మేరకు పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం షి టీమ్ నం 8712686094 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏచిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని.తల్లి తండ్రులు చెప్పినట్టు వినాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసి.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో బీబీపేట ఏఎస్ఐ . సుబ్రహ్మణ్యం పాఠశాల హెడ్ మాస్టర్ .రవీందర్ రెడ్డి .కామారెడ్డి షి టీమ్.సభ్యులు డబ్ల్యూ పిసి .సౌజన్య.మేడం గారు మరియు ఉపధ్యాయు బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- చెన్నారావుపేట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- సిబ్బంది తీరుపై సీరియస్







**చెన్నారావుపేట మార్చి 26 (ప్రజావాణి):**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను వైద్య సిబ్బంది హాజరు పట్టికను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లోగా ఆసుపత్రి ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఆసుపత్రి లోపల పూర్తిస్థాయిలో శానిటైజేషన్ చేయించి రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.అలాగే మందుల నిల్వలను పరిశీలించారు. గడువు ముగిసిన మందులను వెంటనే గుర్తించి పక్కన పడేయాలని రోగులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యమైన మందులే అందాలని స్పష్టం చేశారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తాసిల్దార్ అబిద్ అలీ, ఇంచార్జ్ ఎంపీడీవో ఆయేషా పర్వీన్,ఆర్ ఐ రషీద్,ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం: దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.....



**మార్చి 26దుబ్బాక నియోజకవర్గం ప్రజావాణి:**చేగుంట మండలోని వడియారం గ్రామాల్లో 20 లక్షల NRGES నిధుల ద్వారా చేపడుతున్న సీసీ రోడు గ్రామ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ మరియు వార్డు సభ్యులతో కలిసి పనులు ప్రారంభించిన్న మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.అంతరం వారి ఆహ్వానం మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సమస్యలను వివరించి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్ సీనియర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ స్టాలిన్ నర్సింలు,కాశబోయిన శ్రీనివాస్,చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్,కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,సతీష్,నలిన్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ వార్డు సభ్యులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వైభవోపేతంగా శ్రీరామ కథ పారాయణం



**రాయికల్:మార్చి 26 (ప్రజావాణి):**రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల దుర్గామాత మండపంలో బుధవారం రాత్రి తెలుగు తేజం అవార్డు గ్రహీత కనికరపు వీరస్వామి ఆధ్వర్యంలో శ్రీరామ కథ పారాయణం వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీరామ కథ పారాయణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నట సామ్రాట్ అవార్డు గ్రహీత బొమ్మిడి నరేష్ పాల్గొని శ్రీరామ కథ పారాయణం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... శ్రీరామ కథ పారాయణం అత్యంత పుణ్యప్రదమైనదని, మనసు ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని,ధర్మ మార్గంలో నడిపే శక్తిని ఇస్తుందని ప్రబోధించారు. రామాయణాన్ని పారాయణం చేయడం వల్ల కష్టాలు తొలగిపోయి కార్యసిద్ధి కలుగుతుందని, పాపాలు నశించి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కారణజన్ముడు తులసీదాస్ జన్మ విధానాన్ని చక్కగా వివరించారు.జగిత్యాల, అల్లీపూర్,ఉప్పుమడుగు భజన మండలి ఆధ్వర్యంలో భక్త గాన కచేరి నిర్వహించగా గ్రామస్తులు వినితరించి తన్మయులయ్యారు. అనంతరం నిర్వాహకులు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి,వార్డు సభ్యులు చెట్లపెల్లి అంజన్న,తోట్లె రాజరెడ్డి, దొమ్మటి లావణ్య,నాయకులు,గ్రామస్తులు,భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి...



**చేగుంట మండలం ప్రజావాణి మార్చి 26** చేగుంట మండల కేంద్రంలో 30 లక్షల NRGES నిధుల ద్వారా చేపడుతున్న సీసీ రోడు పనులు గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మరియు వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సమస్యలను వివరించారు,జిల్లా ఇంచార్జీ మంత్రి గారి తో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేద్దాం హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ స్టాలిన్ నర్సింలు, కాశబోయిన శ్రీనివాస్,వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ, చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సతీష్, నలిన్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కశబోయిన మహేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ వార్డు సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా,జిల్లా డిసిసి సభ్యులు



**ప్రజావాణి మార్చి:26 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** హైదరాబాద్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి నివాసంలోని కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా,కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలనీ టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు.రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,జూలూరి సుధాకర్, నిమ్మ విజయకుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, సబ్బాని హరికృష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, పంపరి లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బండారి శ్రీకాంత్, ఉన్నారు.

# శ్రీరామనవమి శోభయాత్ర ను సజావుగా జరుపుకోవాలి

**● డి సి పి రాంరెడ్డి**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 26:**పెద్దపల్లి పట్టణములో శ్రీరామనవమి శోభయాత్ర సందర్భముగా డి సి పి రాంరెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి పురష్కరించుకొని స్థానిక పెద్దపల్లి నందు విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో జరగబోయే శోభాయాత్ర దృష్ట్యా ఈరోజు సర్వ మత పెద్దమనుషుల యుక్తంగా "పీస్ కమిటీ మీటింగ్ " ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ , బి . రామ్ రెడ్డి , ఏసీపీ , జి . కృష్ణ, సీఐ , కే . ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ , జె లక్ష్మణ్ రావు లతో పాటు పట్టణంలో గల సర్వ మత పెద్దలు, ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం ఉద్దేశించి గతంలో మాదిరిగా ఎలాంటి గొడవలకు తావు లేకుండా అందరు సోదరభావంతో మేలుగుతూ పోలీసులకు సహకరించాలని డీసీపీ తెలపడం జరిగినది.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్




**బెజ్జంకి, మార్చి 26(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల అఖిల భారత యువజన సమాఖ్య (AIYF)మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ నీ బెజ్జంకి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో హామీలో ఇచ్చిన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని,చేవెళ్ల డిక్లరేషన్ బహిరంగ సభలో అనేకమైన హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది అని అన్నారు. చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా చేసిన ఈ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, యువజన ఉద్యమాలను అణిచివేయడానికి చేసే ప్రయత్నాలు ఎప్పటికీ విజయవంతం కావని గుర్తు చేశారు.

# అక్షరాబ్యాసం చేపించిన 18 వార్డ్ కౌన్సలర్ కొలిపాక సంపత్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 26:**పెద్దపల్లి పట్టణములోని 18 వార్డు కౌన్సలర్ కొలిపాక సంపత్ మాట్లాడుతూ నేను మాట ఇచ్చిన ప్రకారం అభివృద్ధి చేస్తాను తెనుగువాడలోని ప్రైమరీ స్కూల్ మరియు అంగన్వాడి సెంటర్ ను 18 వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ పరిశీలించి ప్రైమరీ స్కూల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలాన్ని పరిశీలించి దానికి కావలసిన నిర్మాణం చేస్తానని ప్రధాన ఉపాధ్యాయులకు తెలపడం జరిగింది అలాగే అంగన్వాడి స్కూల్ నందు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని చిన్న పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించడం జరిగింది మరియు అన్నప్రాసన చేయించడం జరిగింది. రాబోయే రోజుల్లో ప్రైమరీ స్కూల్ మరియు అంగన్వాడీ విద్యార్థులకు ఏ విధమైన అవసరాలు ఉన్న నేనే ముందుండి చేస్తానని వారికి మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టీచర్స్ అంగన్వాడీ టీచర్ కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు

# గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం



**చిలుకూరు మార్చి 26(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలోని సాయి గ్రామర్ పాఠశాల నాలుగవ తరగతి విద్యార్థులు తెలంగాణ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వేమన యశ్విత,రేపాల గీతికా శ్రీ, కొండా వర్షిత్, ఎడపల్లి మణిదీప్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవిని ఆంజనేయులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసి స్వీట్లు పంచారు. విద్యార్థులు ముందుముందు క్రమశిక్షణతో బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దీప్తి, ఉమా, లావణ్య, అరుణ, ఇందు పాల్గొన్నారు.

# మూగ జీవులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి.

- గ్రామ సర్పంచ్ నాగ్ నాథ్



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 26:**రైతులందరూ మూగజీవులకు గాలికుంటు వ్యాధి నిరోధిక తప్పనిసరి వేయించాలని కంఠలి సర్పంచ్ నాగ్ నాథ్ అన్నారు. పశువైద్య శాఖ గోపాలమిత్రలతో కలిసి పలు పశువులకు గాలి కుంటు నిరోధక టీకాలు వేశారు. ఆవులకు, దూడలకు, బర్రెలకు, గేదెలతోపాటు ఆయా రకాల మూగజీవులకు గాలి కుంటు వ్యాధి నుంచి రక్షించవలసిన అవసరం మన అందరిపై ఉందని, పశు వైద్య శాఖ ద్వారా గ్రామాల వారిగా కొనసాగే ఇట్టి టీకాల కార్యక్రమాన్ని పశువుల పెంపకదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నాగ్ నాథ్ అన్నారు. వారితోపాటు కార్యదర్శి భువనేశ్వర్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించండి...

- గిరిజనల భూ సమస్యలు పరిష్కారం చేయాలి..
- తహసిల్దార్ కు వినతి పత్రము ఇచ్చిన గిరిజన శక్తి సంక్షేమ సంఘం




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలో నీ మందస మండలం లోని గిరిజనులు సమస్యలు పరిష్కారం చేయాలనీ అలాగే ఐటిడిఏ ప్రాజెక్టు మంజూరు చేయాలనీ కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రము ఇచ్చిన గిరిజన శక్తి సంక్షేమ సంఘం. సంఘము నేతలు మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు అనుకూలమైన 5వ సెడ్యూల్లో కలపాలని కోరారు. అంతేకాకుండా జీడీ పంటకు మద్దతు ధర ప్రకటించాలనీ డిమాండ్ చేశారు..రిజర్వాయర్ ఏర్పాటు ద్వారా సాగునీరు అందివ్వాలని కోరారు. వినతి పత్రాలను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కు, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సీతము పేట అలాగే పలాస డివిజనల్ అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా ప్రదేశ్ రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్, సంఘం అధ్యక్షుడు ఎస్.నరసింహారావు,ఈశ్వరరావు , భీమన్న, ధర్మ రాజు , గోపాల్, మోహన్, చిన్న మాధవ రావు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే

- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్
- కాంగ్రెస్ మేనిఫెస్టో సాధన సమితి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన రిలే నిరాహార దీక్ష




**చిలుకూరు మార్చి 26 (ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గురువారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 'కాంగ్రెస్ మేనిఫెస్టో సాధన సమితి' నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిందని, ముఖ్యంగా అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 పూర్తిస్థాయిలో అమలు చేస్తామని,ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని,తన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముందుకు రాకపోవడం దురదృష్టకరమని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు హామీ మేరకు రాష్ట్రంలో 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ముఖ్యమంత్రి చైర్మన్ గా,శాసనసభ కమిటీని, డీజీపీ కన్వీనర్ గా కార్యనిర్వాహక కమిటీని నియమించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను గుర్తించి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని లేకుంటే 'తమ న్యాయమైన కోర్కెలను తీర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వికలాంగులను ఏకం చేసి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని గిద్దె రాజేష్ స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో కాంగ్రెస్ మేనిఫెస్టో సాధన సమితి ముఖ్య నాయకులు చెరుకు నాగభూషణం,ఎం నరసింహ గౌడ్,మొహమ్మద్ మున్నా,షేక్ నయీమ్,వి.భారతి ప్రసాద్ ,వంశరాజ్ రామచంద్ర మరుగుజ్జు,మల్లేష్ లెప్రసి,రమేష్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్,మరుగుజ్జు సైదులు,వేణు గౌడ్,ఉదయ్,అసోసియేషన్ నాయకులు,ఉస్మానియా యూనివర్సిటీ దివ్యాంగుల నాయకులు అశోక్ రాము తీవ్ర వైకల్యం గల వికలాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొనగా, ఈ దీక్ష కు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్,బిఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠా గోపాల్,వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ మహేష్ నాయక్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,బిజెపి వికలాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు,జవాబు ఛానల్ నల్గొండ శ్రీనివాసులు,బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ, సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,బీసీ సంఘం నేత చిరంజీవులు,ప్రజా గాయకురాలు విమలక్క హాజరై మద్దతు తెలిపారు.

# యుద్ధము పేరుతో వంట ఇంట్లో ధరల మంటలు

- బడుగుల బతుకుల్లో బారీ ఆర్థిక భారం..
- గ్యాస్ ధరలు పెంచేసి సరఫరా తగ్గించారూ..
- నల్ల బజారులో గ్యాస్ అమ్మకాలు
- ఇబ్బంది పడుతున్న బడుగు, బలహీన వర్గాలు...








**పలాస ప్రజావాణి ప్రతినిధి :**అమెరికా ఇజ్రాయిల్ కలసి ఇరాన్ పై యుద్ధము ప్రభావము ఇక్కడ బడుగు వర్గాలు కుటుంబాలపై పెనుభారం మోపారని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.. పలాస ఉద్దాన ప్రాంతలో యుద్ధం వల్ల నిత్యవసర సరుకులు ధరలు భారీగా పెంచారు.యుద్ధము రాకముందే వంటగ్యాస్ ధరపెంచారు. దీంతో ఇబ్బందులు పడుతున్న వినియగదారులకు పై వంట గ్యాస్ సరఫరా తగ్గించి వారిని రోడ్ల మీదకు నెట్టారనీ వారు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.. దీనికి తోడు గ్యాస్ సిలిండర్ నల్లబజారు లో వేల రూపాయలు అక్రం వసూళ్లు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు..ఇక నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని తాకడం వల్ల కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నామని వారు తెలిపారు.. వంట నూనే లీటర్ ధర భారీగా పెరిగిందని అలాగే పప్పు ధర కూడా తక్కువ ధరకు రెక్కలు వచ్చాయని బాధితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.. రెక్కడితేనే డొక్క నిండని బడుగు బహీన వర్గాలు పై ధరలు పెంచి ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.ఇప్పటికైనా ధరలు తగ్గించాలని వారు కోరుతున్నారు.

# ఉప్పరపల్లి హైస్కూల్‌లో రీడింగ్ రూమ్ ప్రారంభం

- జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి జిల్లా కలెక్టర్ సత్య శారద
- ప్రభుత్వ బడులకు 200 కంప్యూటర్లు అందజేస్తాం మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్
- పుస్తక పఠనంతోనే మానసిక వికాసం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి






**చెన్నారావుపేట మార్చి 26 (ప్రజావాణి) :**ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన విద్యా చైతన్య కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థులకు వరంలా మారాయని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేర్కొన్నారు. గురువారం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పౌర పఠనాలయం రీడింగ్ రూమ్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు కావాల్సిన పోటీ పరీక్షల మెటీరియల్ దినపత్రికలు కెరీర్ గైడెన్స్ ఈ రీడింగ్ రూమ్స్ ద్వారా అందుబాటులోకి వస్తాయన్నారు. గ్రూప్ డిస్కషన్స్ క్విజ్ పోటీల ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తామని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన కలెక్టర్ వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. క్రాఫ్ట్ టీచర్ ఇందిరా పర్యవేక్షణలో విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలను చూసి ఆమె ముచ్చటపడ్డారు.నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం తో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే 60 కంప్యూటర్లు పంపిణీ చేశామని త్వరలోనే మరో 200 కంప్యూటర్లను అందజేస్తామని వెల్లడించారు. అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ... గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. డిఈఓ జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలోనూ లైబ్రరీ పీరియడ్‌ను ఖచ్చితంగా నిర్వహించాలని విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పెంచే బాధ్యత ఉపాధ్యాయులదేనని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'సెల్ఫీ పాయింట్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కలెక్టర్ తో సహా ఇతర అధికారులు అక్కడ ఉత్సాహంగా ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి అలివేలు, డిఎంహెచ్ఓ సాంబశివరావు, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, తహసీల్దార్ మహమ్మద్ దిలావర్ అబిద్ అలీ, ఎంపీడీఓ అయేషా పర్వీన్, ఆర్ఐ రషీద్, ఎంఈఓ పాపమ్మ, ఉప సర్పంచ్ అన్వేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సకల మనోరథాల సాధనార్థం విశేష హోమం....

- స్వర్ణగిరి క్షేత్రంలో ఘనంగా వసంత నవరాత్రి మహోత్సవాలు.
- స్వర్ణగిరిలో 8వరోజు శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 26:**భూలోక వైకుంఠంగా యాదాద్రి తిరుమల తిరుపతి గా కీర్తించబడుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవ స్థానంలో వసంత నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నిర్వహించబడుతున్న శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం ఎనిమిదో రోజు భక్తి, వైభవాల సమ్మేళనంగా ఘనంగా కొనసాగినది. ప్రాతః కాలంలో యాగశాలలో వేదపండితుల వేదమంత్ర ఘోషల మధ్య శ్రీమద్రామాయ ణ పారాయణం శ్రద్ధాభక్తులతో నిర్వహించబడినది. అనంతరం జగత్క్షేమం , సర్వలోక మంగళం , భక్తుల సకల మనోరథాల సాధనార్థం విశేష హోమ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించ బడినవి. ఈ దివ్య మహోత్సవాలలో పాల్గొనుటకు అనేక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి , యజ్ఞశాలలో జరుగుతున్న పవిత్ర కర్మలను దర్శిస్తూ తమ భక్తిని సమర్పించినారు. వేద ఘోషలు , హోమాగ్ని జ్వాలల మధ్య క్షేత్రం ఆధ్యాత్మిక కాంతితో ప్రకాశించి , భక్తుల హృదయాలలో దైవాను భూతిని నింపుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు అన్నారు.

# జిల్లాలో పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ కొరత లేదు....

- భయాందోళన చంద నవసరం లేదు.
- ఎక్కడ కూడా నో - స్టాక్ బోర్డులు పెట్టకూడదు.
- రెవెన్యూ అదనపు కలెక్టర్ వెనకా రెడ్డి.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 26:**జిల్లాలో పెట్రోల్ , డీజిల్ వంట గ్యాస్ (ఎల్ పి జి) కొరత లేదు -- భయాందోళన లతో కొనుగోలు చేయవద్దని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి జిల్లాలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం రోజు అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లాలోని సేల్స్ ఆఫీసర్స్ , పెట్రోల్ బంకుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా నో - స్టాక్ బోర్డులు పెట్టకూడదని , ముందస్తు స్టాక్ బుకింగ్ చేసుకోవాలని , స్టాక్ 24 గంటలలో డెలివరీ చేయాలని సేల్స్ ఆఫీస్సర్లకు సూచించారు. పెట్రోల్ బంకులలో మౌలిక సదు పాయాలు ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా పెట్రోల్ , డీజిల్ లేదా వంట గ్యాస్ (ఎల్పిజి) కొరత లేదని , ఆయిల్ రిఫైనరీల నుండి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా యంత్రాంగం పూర్తిగా , సక్రమంగా పని చేస్తుందన్నారు. జిల్లా ప్రజల రోజువారీ అవసరాలను తీర్చడానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కొన్ని పెట్రోల్ బంకులలో తాత్కాలిక "నో స్టాక్" బోర్డులు కనిపించడం , తప్పు వదంతుల వల్ల ప్రజలు ఫానిక్ లో ఇంధనం కొనుగోలు చేయడం వల్లనే జరుగు తుంది. భయం వల్ల ప్రజలు ఒక్కసారిగా ఎక్కువ ఇంధనం కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే 2.5 -- 3 రెట్లు విక్రయాలు పెరిగాయి.
పెట్రోల్ లేదా డీజిల్ ను డబ్బాలు / క్యాన్లలో నిల్వ చేయడం పిఈఎస్ఓ నిబంధనలకు విరుద్ధం. ఇది అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చు. అక్రమ నిల్వ , బ్లాక్ మార్కెట్ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాము. ఓఎంసీల అడ్వాన్స్- పేమెంట్ మార్పుల వల్ల స్థానిక డీలర్లకు తాత్కాలిక సమస్యలు మాత్రమే ఏర్పడ్డాయి , సరఫరాలో లోపం లేదు.
అదనపు కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి...
భయాందోళనలతో ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దు. తమకు అవసరమైనంత మాత్రమే కొనుగోలు చేయండి. ప్రభుత్వ అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను నమ్మకండి / ఇతరులకు పంపకండి.

# ఆళ్లపల్లిలో కొమురం భీమ్ విగ్రహంపై వివాదం -- అధికారులకు జేఏసీ వినతిపత్రం





**ప్రజావాణి / ఆళ్లపల్లి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 27:**ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఆదివాసి హత్య కార్యచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించే గిరిజన యోధుడు కొమురం భీమ్ విగ్రహ నిర్మాణానికి సంబంధించిన అంశంపై ఈ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.జేఏసీ నేతలు వివరించిన ప్రకారం, గత సంవత్సరం స్థానిక గిరిజనులు కొమురం భీమ్ విగ్రహ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా, రెవెన్యూ శాఖ అధికారులు అకారణంగా జోక్యం చేసుకుని ఆ కార్యక్రమాన్ని నిలిపివేశారు.ఈ చర్య గిరిజన సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజనుల చరిత్ర, గౌరవాన్ని ప్రతిబింబించే విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకోవడం వారి మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా హక్కులను నిర్లక్ష్యం చేయడమేనని వారు విమర్శించారు. ఇదే సమయంలో కొమురం భీమ్ కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన స్థలంలో ఒక గిరిజనే తరుడు గృహ నిర్మాణం చేపడుతున్నప్పటికీ, అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు.విగ్రహ నిర్మాణాన్ని నిలిపివేసిన అధికారులు, అదే స్థలంలో జరుగుతున్న అనధికార నిర్మాణాన్ని ఎందుకు అడ్డుకోవదం లేదని ప్రశ్నించారు. ఈ ద్వంద్వ వైఖరి వెనుక ఎవరి ప్రభావం ఉందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ మూడు ముఖ్య డిమాండ్లు చేసింది:
1.కొమురం భీమ్ విగ్రహ నిర్మాణానికి తక్షణ అనుమతి ఇవ్వాలి.
2.కమ్యూనిటీ హాల్ స్థలంలో జరుగుతున్న అనధికార గృహ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, స్థలాన్ని రక్షించాలి.
3.గిరిజనుల హక్కులు, గౌరవాన్ని కాపాడే విధంగా పారదర్శక చర్యలు తీసుకోవాలి.
లేదంటే గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు కలిసి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. దీనికి పూర్తి బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి మండల అధ్యక్షులు పాయం రమేష్‌తో పాటు ఏడూళ్ల రమేష్, గొగ్గల గాదెరాజు, వెంకటకృష్ణ, వినోద్, సురేష్, సర్వేష్, రామకృష్ణ, రవి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల ప్రక్రియ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి...

- జనగణనలో తప్పులకు తావులేకుండా చూడాలి.
- జిల్లా కలెక్టర్ ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 26:**జనాభా లెక్కంపు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండి జనగణనలో తప్పులకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ , ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. గురు వారం రోజు జిల్లా కలెక్టర్ , ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జనగణన - 2027 ఫేస్ - 1 గృహాల జాబితా , గృహ గణన ( హెచ్ ఎల్ ఓ) నిర్వహణలో భాగంగా నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు , జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్ లకు చివరి రోజు శిక్షణ తరగతులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని , అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండా లన్నారు. డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని , అలాగే జన గణన నిబంధనలపై పూర్తి అవగాహనతో తప్పులు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ కంప్యూటర్ లో చేస్తున్న పని విధాన్ని కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు , సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా గణాంక అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర యాజమాన్య పద్ధతులతో మామిడి దిగుబడి పెంపు :గువ్వల రమేష్ రెడ్డి



**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 26:**మామిడి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చౌడేపల్లి స్థానిక మండల పరిపాలన భవన సముదాయంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మామిడి కవర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సాగు చేస్తే దిగుబడి పెరగడంతో పాటు నాణ్యత కూడా మెరుగవుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలను అమలు చేస్తోందని, ఉద్యానవన పంటలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నదని ఆయన చెప్పారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ముఖ్యంగా మామిడి తోటల్లో కవర్ల వినియోగం వల్ల పండ్ల నాణ్యత మెరుగుపడటమే కాకుండా పురుగుమందుల వినియోగం తగ్గి, మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందని వివరించారు.ఎంపీడీవో లీలావతి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని సమగ్ర యాజమాన్య పద్ధతులను అమలు చేస్తే స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి సంతోషి కుమారి రైతులకు అందుతున్న సబ్సిడీలు, పంట రక్షణ చర్యలు, నీటి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి, బోయకొండ సుబ్బు, విజయ భాస్కర్ రెడ్డి, హమీద్ భాషా, ముని వెంకటప్ప, చంగల్ నాయుడు, సోము రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్లాస్టిక్ తో పర్యావరణానికి ముప్పు

**రాయికల్:మార్చి 26 (ప్రజావాణి) :**రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో 1994లో స్థాపించబడిన శ్రీ వెంకటసాయి సేవా సమితి సభ్యులు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యం కాపాడాలనే సదుద్దేశ్యంతో గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా సుమారు రూ.20వేలు విలువగల 250 స్టీల్ ప్లేట్లను ఆలయ కమిటీకి బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే నష్టాలను గుర్తించి ఇలాంటి చర్యలు తీసుకోవడం అవసరమని తెలిపారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటసాయి సేవాసమితి సభ్యులు అంబాల రాంరెడ్డి, దశమందం రాంరెడ్డి, దశమందం లక్ష్మణ్, వట్టిమల్ల రాజసాగర్,సంద భూమ నర్సయ్య, బద్దినపెల్లి లింగం, చింతలూరి కమలాకర్, కొల్లూరి నర్సయ్య,అయిత కళాధర్,గడ్డం మల్లారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు, గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు,దుగ్యాల రాజేశ్వర్ రావు, అయిడ్లేని గంగారెడ్డి, గుజ్జుల కిరణ్, దుగ్యాల రమాపతి రావు, సూర విజయ్,ఏనుగంటి పెద్ద లింబన్న తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వసంత నవరాత్రి దుర్గా పూజలు

- అమ్మవారికి 52 ప్రసాదాలతో పూజలు చండీ హోమం



**పలాస ప్రజావాణి ప్రతినిధి:** కాశీబుగ్గ ఎల్ సి గేటు వద్ద నెలకొన్న శ్రీ పంచముఖ ఆంజనేయ ఆలయంలో వసంత మాస దుర్గా నవీన్ పూజలో భాగంగా దుర్గాదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేపట్టారు. గురువారం అష్టమి సందర్భంగా చండీ హోమం చేపట్టి అమ్మవారికి 52 ప్రసాదాలతో ప్రత్యేక నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు .సాయంత్రం సప్తశతి పారాయణం రామాయణ కావ్య గాథన్ వినిపించారు కార్యక్రమంలో అర్చకులు బుద్ధిరాం పంతులు రాజేష్ పాల్గొన్నారు. శ్రీరామనవమితో తొమ్మిది రోజులు దుర్గామాతలు పూజలు ముగిస్తాయని అర్చకులు తెలిపారు

# హుస్నాబాద్ నుండి బెజ్జంకి కీ బస్సు సర్వీస్ ప్రారంభం



**బెజ్జంకి,మార్చి 26(ప్రజావాణి):**ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు హుస్నాబాద్ బస్ స్టేషన్ నుండి బెజ్జంకి కీ బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తున్నట్లు హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి ఉదయం 9 గంటలకు బయలుదేరి వయా మైసంపల్లి, చంచల్ చెరువుపల్లి, కోహెడ మీదుగా బెజ్జంకి 10 గంటల వరకు చేరుకుంటదని తెలిపారు. తిరిగి బెజ్జంకి నుండి ఉదయం 10:10 కీ బయలు దేరి 11:20 గంటల వరకు చేరుకుంటదన్నారు. ఈ యొక్క బస్సు రాకతో కోహెడ, బెజ్జంకి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చావలి రామరాజు ఘనవిజయం



**మధిర మన ప్రజావాణి మార్చ్ 26** మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చావలి రామరాజు ప్యానల్ ఘనవిజయం సాధించింది ఆయన ప్యానెల్ లో పోటీ చేసిన అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూడు ప్రధాన పదవులు చావలి రామరాజు ప్యానెల్ కైవాసం మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మొత్తం 39 ఓట్లు పోల్ కాగా, అధ్యక్షులుగా పోటీ చేసిన చావలి రామరాజుకి 24 ఓట్లు కావూరి రమేష్ కి 15 ఓట్లు వచ్చాయి. తొమ్మిది ఓట్ల మెజార్టీతో రామరాజు అధ్యక్షులుగా గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా పోటీచేసిన కోట జ్ఞానేశ్ కి 25 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి పల్లపోతు కృష్ణ రావుకి 14 ఓట్లు వచ్చాయి. 11 ఓట్ల మెజార్టీతో కోట జ్ఞానేష్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా పోటీ చేసిన సునీతకి 22 ఓట్లు రాగా ఆమె ప్రత్యర్థి భైరవభట్ల వెంకటరమణ కి 17 ఓట్లు వచ్చాయి దీంతో ఆమె ఐదు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

# వయోవృద్ధుల ఉచిత ఆరోగ్య శిబిరం

- ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి డాక్టర్ పి.సరోజ



**చెన్నారావుపేట మార్చి 26 (ప్రజావాణి)** :చెన్నారావు పేట మండల కేంద్రంలోని శివాలయ ప్రాంగణంలో గురువారం మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ప్రతి నెల మొదటి గురువారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల కూడా వృద్ధులకు మహిళలకు ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ పి.సరోజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడుతూ.. వృద్ధులు తమ ఆరోగ్యం పట్ల నిరంతరం జాగరూకతతో ఉండాలని సూచించారు. వయసు రీత్యా వచ్చే మార్పులను గమనిస్తూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చని తెలిపారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు తమ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య బృందం సభ్యులు సి హెచ్ ఓ భద్రయ్య, హెచ్ ఇ వసంత,వయోవృద్ధుల సంఘం మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, మాజీ జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, వరంగంటి మల్లయ్య, కుమారస్వామి, రామెల్, నామని సురేందర్, సార్యా, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అంగన్వాడీ కేంద్రాలను ఒంటిపూట నిర్వహించాలి

- తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 26):** రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను నిర్వహిస్తున్నట్లుగానే తెలంగాణలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఒంటిపూట మాత్రమే నిర్వహించేటట్లుగా ఉత్తర్వులు ఇవ్వాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. వారు విలేకరులతో మాట్లాడుతూ 6 నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వేసవి ఎండల దృష్ట్యా ఒంటి పూట బడులు నిర్వహించి, వారి కంటే చిన్న వయసు కలిగిన 3 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు మాత్రం రెండు పూటలు నిర్వహించడం సరైనది కాదని, అరకొర వసతులతో విద్యార్థులు ఈ ఎండలను తట్టుకొని రెండు పూటలు అంగన్వాడీ కేంద్రంలో ఉండలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పిల్లలకు వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురవుతారేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని, ఈ ఎండ వేడిమి దృష్ట్యా పిల్లలను కేంద్రంలో రోజంతా ఉంచడం తల్లిదండ్రులకు ఇష్టం లేక ఇండ్లకు తీసుకు వెళుతున్నందున అంగన్వాడి కేంద్రాలను ఒంటి పూట మాత్రమే నిర్వహించేటట్టు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వేసవి ఎండల దృష్ట్యా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు సరైన వసతి సౌకర్యాలు, చల్లటి మంచినీటి సౌకర్యంతోపాటు చల్లటి మజ్జిగ ఇవ్వాలని కోరారు.

# అంగన్వాడీ టీచర్లు సమాజానికి పునాదిరాళ్లు...

- అసెంబ్లీలో తన గలాన్ని వినిపించిన విప్ బీర్ల ఆయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 26:**గురువారం రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అంగన్వాడి టీచర్ల సమస్యల పై తన గళాన్ని వినిపించారు.అంగన్వాడి విభాగంలో సుమారు 70 వేల మంది టీచర్లు , హెల్పర్లు గత 40-50 సంవత్సరాలుగా నిరంతరం సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్‌ను నిర్మించడంలో అంగన్వాడి అక్కచెల్లెలు కీలక పాత్ర పోషిస్తున్నారు. పోష కాహారం అందించడం , గర్భిణీ స్త్రీలను సంరక్షించడం వంటి బాధ్యతలతో వారు సమాజానికి బలమైన పునాది వేస్తున్నారు. అంగన్వాడి సిబ్బంది 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ జీవన స్థితి మెరుగవుతుందని , వేతనాలు పెరుగుతాయని ఆశించారు. కానీ వాస్తవానికి పని భారం పెరిగినప్పటికీ , వేతనాల్లో పెరుగుదల కనిపించలేదు. గతంలో అంగన్వాడి సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం కొద్దిరోజులు సమ్మె కూడా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ సమస్యలు పరిష్కార మవుతాయని అంగన్వాడి సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. అందువల్ల , అంగన్వాడి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మ్యాని ఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అంగన్వాడి సిబ్బందికి నెలకు రూ. 18,000 వేతనం ఇవ్వాలని కోరుతున్నాము. పిఎఫ్ సౌకర్యం కల్పించాలి , ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులను భర్తీ చేయాలి , పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి , రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ సదుపాయం కల్పించాలి , అంగన్వాడి అక్కచెల్లెలు చేస్తున్న సేవలను గుర్తించి , వారికి తగిన గౌరవం , భద్రత , సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని విప్ బీర్ల ఆయిలయ్య కోరారు.

# జీవన్ రెడ్డికి మద్దతుగా వెల్గటూర్ ఏఎంసీ చైర్మన్ రాజీనామా



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి మార్చ్ 26 (ప్రజావాణి):**గడిచిన నాలుగు దశాబ్దాలుగా రాష్ట్రంలో, ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పట్ల పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అనుచర వర్గం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలిగించేలా, వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్న పరిస్థితుల నేపథ్యంలో ఆయన తీసుకున్న రాజీనామా నిర్ణయానికి మద్దతుగా పలువురు నేతలు బయటకు వస్తున్నారు. ఈ క్రమంలోనే వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక రెడ్డి తన పదవికి రాజీనామా సమర్పించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన సీనియర్ నాయకుడికి జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, తాను మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆవిడ ప్రకటించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షించి లబ్ధిదారులకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఇస్లావత్ తండా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 802 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 736 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో, కొన్ని గృహ ప్రవేశాలకు సిద్ధంగా, రూఫ్ స్థాయి, లేంటల్ స్థాయి, బేస్మెంట్ స్థాయిలలో ఉన్నాయని తెలిపారు. పునాది పూర్తయిన తర్వాత, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్ధం చేయాలని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని, ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించుకోవాలని, దశలకు అనుగుణంగా బిల్లు వస్తున్నాయి కాబట్టి నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు.

అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని, తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు, సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, హౌజింగ్ డిఇ జగ్రాం, ఏఇ నవ్య, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్‌లో జూద స్థావరంపై పోలీసుల మెరుపు దాడి



**ప్రజావాణి మార్చి :26 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈ దాడిలో 7 మందిని పట్టుకున్నారు. రూ. 9,280 నగదు, 7 మొబైళ్ళు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ యం. రాజేష్ చంద్ర్ ఇలా అన్నారు, "జూదం జీవితంలను చిన్నాభిన్నం చేస్తుంది. వ్యసనాలకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోండి" అని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు

# గంటల వ్యవధిలోనే మొబైల్ చోరీ కేసు ఛేదన

- ఎస్పీ రాజేష్ చంద్ర



**ప్రజావాణి మార్చ్:26 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**మాచారెడ్డి మండల కేంద్రంలో జరిగిన మొబైల్ దుకాణం చోరీ కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. స్థానిక మొబైల్ షాపు తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన నిందితుడిని వాహనాల తనిఖీ సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి 3 మొబైల్ ఫోన్లు మరియు నగదు స్వాధీనం చేసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని పట్టుకోవడం విశేషం.ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన ఎస్సై అనిల్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోమ్ గార్డ్ భాస్కర్‌లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ అభినందించారు. నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు.స్థానిక ప్రజలు పోలీసుల వేగవంతమైన చర్యలను అభినందించారు.

# శ్రీ సీతారాముల కల్యాణం చూద్దమురారండి

- రామయ్య కళ్యాణ ఘడియ... లోకం అంత సంబురాలు
- ముస్తాబైన కళ్యాణ మండపం...
- దక్షిణ అయోధ్య భద్రాద్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.











**భద్రాచలం/మన ప్రజావాణి (మార్చి 26):** భక్త రామదాసు నిర్మించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం"దక్షిణ అయోధ్య"గా ప్రసిద్ధి చెందినదని, ఈ పవిత్ర క్షేత్రానికి దేశ విదేశాల నుంచి భారీగా భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత ఢ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. గురువారం భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం, మహా పట్టాభిషేకం ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించేందుకు విచ్చేయనున్నారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, వీఐపీలు, వివిఐపీలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని మంత్రి ఆదేశించారు. శుక్రవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్వామివారి కల్యాణం, 28వ తేదీన అదే సమయాల్లో మహా పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.351 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. స్వామివారి కల్యాణం అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు రహదారులు, రైల్వే, నదీ మార్గాల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటున్నామని, అమరావతి-- జగదల్పూర్ మధ్య రవాణా సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకొని కరకట్టల ఎత్తు పెంపు, ఘాట్‌ల నిర్మాణం, రెండో పీట నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో భక్తుల రాకను మరింత సులభతరం చేసే దిశగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అనంతరం భద్రాచలం అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికల ఫోటోలను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఎస్పీ రోహిత్ రాజ్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం మిథిలా స్టేడియం వద్ద జిల్లా కలెక్టర్ అంకిత్ సెక్టార్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలంబ్రాల కౌంటర్లు, ప్రసాదాల కౌంటర్లు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సెక్టార్ అధికారులు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# బోయకొండ గంగమ్మ దేవస్థానంలో హుండీ లెక్కింపు -- రూ. 35 లక్షలకుపైగా ఆదాయం



**మన ప్రజావాణి చౌడేపల్లి మర్చి 26**అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి మండలం, దిగువపల్లి గ్రామంలో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే దేవిగా భక్తుల విశ్వాసం పొందిన ఈ దేవస్థానంలో గత 31 రోజులకు సంబంధించిన ఆదాయం గణనీయంగా నమోదైంది.హుండీ లెక్కింపులో నగదు రూపంలో రూ. 35,33,848/-లు సమకూరినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా బంగారం 10 గ్రాములు, వెండి 136 గ్రాములు లభించాయి. విదేశీ కరెన్సీగా నేపాల్ రాష్ట్ర బ్యాంక్ 5 రూపాయల నోటు, శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ 20 రూపాయల నోటు, బహ్రెయిన్ సెంట్రల్ బ్యాంక్ 5 దినార్ నోటు ఒక్కొక్కటి లభించాయి.ఇక అన్నదాన హుండీ ద్వారా రూ. 12,444/-లు, శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానం హుండీ ద్వారా రూ. 22,652/-లు ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన ఉప కమిషనర్ ఢ కార్యనిర్వహణాధికారి జె. ఏకాంబరం, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎస్. శశి కుమార్, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రతినిధులు, దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.భక్తుల విశ్వాసం, అధిక సంఖ్యలో దర్శనార్థుల రాకతో దేవస్థానానికి ఆదాయం పెరుగుతోందని అధికారులు తెలిపారు.

# వైష్ణవి దేవి ఆలయంలో వసంత నవరాత్రులు



**మన ప్రజావాణి చౌడేపల్లి మర్చి 26** చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో వసంత నవరాత్రుల సందర్భంగా ఎనిమిదవ రోజు అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగ భైరవ స్వామికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి పంచదీపారాధనలు సమర్పించారు.వివాహం కాని వారు, సంతానం కోసం ఆశపడుతున్న వారు, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న వారు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులు అష్టమి రోజున నాగ భైరవ స్వామికి పంచదీపారాధన చేస్తే శుభఫలితాలు కలుగుతాయని విశ్వాసంతో పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయం వేళ అమ్మవారికి మరియు నాగ భైరవ స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించి, అనంతరం రంగురంగుల పూలతో అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. ఈ అలంకరణను దర్శించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి దర్శన భాగ్యం పొందారు.అనంతపురం, మదనపల్లి, చౌడేపల్లి, పుంగనూరు మరియు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ రోజు ఉభయదారులుగా అనంతపురానికి చెందిన రామచంద్ర ప్రసాద్ రావు, వారి ధర్మపత్ని శ్రీలక్ష్మి వ్యవహరించి పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధారాణికిపూల మొక్క అందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**గురువారం ఖమ్మం జిల్లా పర్యట నకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి సుధారాణిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ నందు మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకొని పూల మొక్కను అందించారు.

శుక్రవారం, మార్చి 27, 2026 | ప్రజావాణి తెలుగు డైలీ | 8

# ఇండస్ట్రియల్ పార్కు కోసం మా భూములు వదులుకోలెము..

- రైతుల పొట్ట కొట్టవద్దు
- ఖబర్దార్ సీఎం, ఖబర్దార్ ఎమ్మెల్యే
- పరిగి నియోజకవర్గం రాపోల్,కల్లాపూర్ గ్రామస్తులు






**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,పరిగి, మార్చి26:**ఇండస్ట్రియల్ పార్క్ పేరిట పరిగి నియోజకవర్గం కాడ్లా పూర్, రాపోలు గ్రామాల్లో 1200 ఎకరాల భూమిని అన్యాయంగా దోచుకుంటున్న రాక్షస కాంగ్రెస్ సర్కార్.తమ పొలాలను ఇండస్ట్రియల్ పార్క్ కోసం లాక్కోవద్దంటూ పరిగి బస్టాండ్ ముందు రైతుల ఆందోళన. పంటలు పండే తమ భూములు లాక్కోవద్దంటూ పోలీసుల కాళ్ళ మీద పడి ప్రాధేయ పడ్డ రైతులు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజలపై పోలీసుల దాడి.మహిళలని కూడా చూడకుండా విచక్షణారహితంగా రాక్షసంగా తోసేసిన పోలీసులు.తమ దందా కోసం రైతుల పొలాలను గుంజుకోవాలని చూసే రియల్ ఎస్టేట్ బ్రోకర్ రేవంత్ సర్కార్‌ను ఆ రైతులే తరిమికొట్టుడు ఖాయం..

# అసెంబ్లీలో గలమెత్తిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.....

- నాడు సంక్షేమం నేడు సంక్షోభం
- రైతులను డోకా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్
- పై కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



కరువు కాటకాలతో రైతన్నల ఆత్మహత్యలు ఆకలి చావులతో తల్లడిల్లిన తెలంగాణలో తెలంగాణ ప్రదాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి, గోదారి జలాలను పారించి 24 గంటల కరెంటు అందించి, రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేసి, మిషన్ కాకతీయ ద్వారా చెరువుకుంటలను పునరుద్ధరించి వ్యవసాయంలో సంక్షేమం తీసుకొస్తే,వరంగల్ డిక్లరేషన్ అంటూ బోలెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని సంక్షోభానికి గురిచేస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యవసాయ బడ్జెట్ పై అసెంబ్లీలో జరిగిన సుధీర్ఘ చర్చలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను జరిగిన మోసాన్ని మరొక్కసారి గుర్తు చేశారు.కరోనా సమయంలో కూడా కేసీఆర్ గారు రైతులకు రైతుబంధు అందించడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులతో రుణమాఫీ కి నిధులు మళ్లిస్తూ డోకా చేశారని, సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదన్నారు.కౌలు రైతులకు, రైతు కూలీలకు రైతు భరోసా ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బంధు బంధువుతుందని కేసీఆర్ అన్న మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ నిజం చేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు.గత రెండేళ్లుగా వ్యవసాయానికి బడ్జెట్ పేపర్ మీద ఉంటుంది తప్ప అమలులో లేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి లేదని ఆయన ఎద్దేవా చేశారు.నేడు ఎక్కడికి వెళ్లినా రైతులు ఎరువుల కోసం విత్తనాల కోసం కరెంటు కోసం నానా ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.యూరియా కోసం యాప్ తేవడంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.కెసిఆర్ గారి హాయంలో మోటార్లకు మీటర్లు పెడతామంటే కోట్లాది రూపాయలు ఇస్తామన్నా గానీ కెసిఆర్ గారు తిరస్కరించారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే దిశగా పని చేస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితోటి పనిచేసి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని అలాగే గతంలో నిలిచిపోయిన కాలువ నిర్మాణం చేపట్టాలని రైతులకు సాగు నీరు అందించాలని, గతం లో ఎగవెట్టిన రైతుభరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు..

# రోడ్డు భద్రత వారోత్సవాలలో పాల్గొన్న వైరా ఎ సిపి సారంగపాణి



**మధిర మన ప్రజావాణి మార్చి 26** మధిర రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన అర్రివే అలివే అనే ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా వైరా ఏసిపి శ్రీ సారంగపాణి పాల్గొని, ఈ కార్యక్రమానికి హాజరైన మధిర రూరల్ మండల సర్పంచులు, ఉపసర్పంచ్లు మరియు గ్రామ పెద్దలకు రోడ్డు భద్రత గురించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ డి .మధు, మధిర టౌన్ సిఐ డి .రమేష్ ,మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ లక్ష్మి భార్గవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట యోధుడు ధర్మం బిక్షం సేవలు చిరస్మరణీయం..

- ట్యాంక్ బండ్ పై ధర్మ బిక్షం విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.
- గీతా పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ డిమాండ్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 26** పేద బడుగు బలహీన వర్గాల పోరాట యోధుడు గీత కార్మికుల జన బాంధవుడు బొమ్మగాని ధర్మం బిక్షం సేవలు చిరస్మరణీయమని , అయన విగ్రహాన్ని ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై పెట్టి ఆయన జీవిత చరిత్రను పాఠ్యాం శాలలో చేర్చి భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని గీతా పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బిలగాని సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున భువనగిరి పట్టణ సిపిఐ జిల్లా కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ గీతా పనివారాల సంఘం జాతీయ వ్యవస్థాపన అధ్యక్షులు కీ.శే. కామ్రేడ్ బొమ్మగాని ధర్మం బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన గీతా పని వారిలా సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ బాధ్యులు బోలగాని సత్యనారాయణ అనంతరం మాటా డుతూ 3సార్లు శాసన సభ్యులుగా 2సార్లు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసి గీసే వారిదే చెట్టు దున్నేవానిదే భూమి నినాదంతో ఆరంభమైన ఆయన పోరాటం హర్రాజు విధానం రద్దు మద్య పానం నిషేధం నుంచి కల్లును మినహాయింపు చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమి , గీత వృత్తిని పరిశ్రమగా నెలకొల్పాలని , ప్రమాదంలో మరణించిన గీత కార్మికుల కుటుంబానికి 5 లక్షలు ఇవ్వాలని వంటి అనేక సమస్యలపై ప్రజాక్షేత్రంలో అసెంబ్లీలో పార్లమెంట్లో తన గళాన్ని వినిపించి విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. గీత వృత్తి పెన్షన్ను 2000 నుంచి 5000 కు పెంచాలని పెండింగ్లో ఉన్న ఎక్సగ్రేషియా వెంటనే చెల్లించాలని , గీత కార్మికులకు మోపేడ్ వాహనాలు , స్టీపి మోపులను ఇవ్వాలని , భువనగిరి మండలం నందనం గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నీరస పరిశ్రమ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని 5 లక్షలు ఉన్న ఎక్స్రేషియా ను 10 లక్షల కు పెంచాలని , గీత కార్మికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి 3 వేల కోట్ల నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ , జిల్లా కమిటీ సభ్యులు గాదెగాని మాణిక్యం , ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు , సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ , నాయకులు సామల భాస్కర్ , బద్దం వెంకట్ రెడ్డి , పిన్నం జగన్ , ఎండి బాబా , మామిండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానవజన్మ అద్భుతమైంది

- విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి
- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది




**ప్రజావాణి మార్చి 26,సూర్యాపేట:** మానవజన్మ అద్భుతమైందని విద్యార్థిని, విద్యార్థులు జీవితాన్ని వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించినప్పుడే జీవితానికి సార్ధకత చేకూరు తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో గురువారం ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ చీకూరి సాయికృష్ణ రేవతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేపటి పౌరుల నిర్మాణం వ్యాఖ్యాత, భారతదేశ ప్రఖ్యాత వక్త, శ్రీ వేణు కళ్యాణ్ ప్రత్యేక కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని జీవితం ఎంతో గొప్పదని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి లక్ష్యసాధన పై దృష్టి పెట్టి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల్ని ఎలా తీర్చిదిద్దాలి, తల్లిదండ్రులకు ఎలా మార్గ నిర్దేశం చేయాలి, ఉపాధ్యాయులను శక్తివంతం చేసేలా వేణు కళ్యాణ్ ద్వారా వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్, ఈద ప్రవీణ్, బైరు శైలేందర్ గౌడ్, ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం సూపర్ విజర్లకు సమీక్షా సమావేశం

- జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 26:**ఈ రోజు సమగ్ర జిల్లా అధికారుల భవన సముదాయం, పెద్దపల్లి లో ని మినీ సమావేశ మందిరం యందు జిల్లా లోని పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల వైద్య అధికారులు, సూపర్ వైజర్ సిబ్బందికి సమీక్ష సమావేశం ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవములను పెంచాలి అని అన్నారు. గర్భిణి స్త్రీ లను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలి అన్నారు. గర్భిణులు పరీక్షలకు జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి కి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రామగుండం, ఇతర కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లకు తరలించి నపుడు ఎ ఎన్ ఎమ్ లు కూడా వెళ్ళాలి అని అన్నారు. బర్త్ ప్లాన్ ప్రకారం అదే ఫెసిలిటీ లో డెలివరీ అయ్యేలా చూడాలి అన్నారు. పి. సి. వి. వాక్సినేషన్ ను సంబంధిత కేంద్రాలలో టార్గెట్ ప్రకారం వేయించాలి అని అన్నారు. ఎన్ సి డి స్క్రీనింగ్ గడువు లోపు పూర్తి చేయాలి అన్నారు. టి.బి. ప్రోగ్రామ్ లో నిక్షయ్ శివిర్ ఫేజ్ 2 లో అనుమానిత లక్షణాలు ఉన్నవారిని, వల్నరబుల్ జనాభాను టి బి స్క్రీనింగ్ తేమడ పరీక్ష, ఎక్స్ రే పరీక్షల ద్వారా నిర్వహించాలి అని అన్నారు. వేసవి కాలంలో వడ దెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలని, ఓ ఆర్ ఎస్ కార్నర్ లు ఏర్పాటు చేయాలి అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈ నెల 31 వరకు పి ఎచ్ సి లలో స్పెషలిస్ట్ వైద్య సేవలు, గైనకాలజీ, పెడియాట్రిక్, ఆర్థోపెడిక్, ఆప్తల్మోలజి, జనరల్ మెడిసిన్, డెంటల్ స్పెషలిస్ట్ సేవలు ఉంటాయి అని అన్నారు. ఈ నెల 28 న కునారం పి. ఎచ్. సి.లో, 30న మేడారం పి. ఎచ్. సి.లో, 31 న ముత్తారం పి. ఎచ్. సి.లో ఈ శిబిరాలున్నాయి. వీటిని ఆయా సమీప ప్రాంత ప్రజలు సద్వినియోగ చేసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ బి శ్రీరాములు, డాక్టర్ వి వాణిశ్రీ , డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి కిరణ్ కుమార్, వైద్య అధికారులు, సూపర్ వైజర్ కేడర్ సిబ్బంది, డి. ఎం . ఎచ్. ఓ. కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, మధుసూదన్, రాజేశం, మహేందర్ పాల్గొన్నారు.

# ప్రమాద భీమా చెక్కు అందజేత




**రాయికల్:మార్చి26 (ప్రజావాణి) :**రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన అల్లకొండ జమున గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రాయికల్ బ్రాంచ్ లో నిర్భయ సేవింగ్ ఖాతాను ప్రారంభించారు. ఇటీవలే ప్రమాదవశాత్తు ఖాతాదారురాలు మరణించగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రమాద భీమా కింద మంజూరైన ఒక లక్ష రూపాయల చెక్కును గురువారం రాయికల్ ఎస్సై సిహెచ్.సుధీర్ రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సోమ మధు, సీనియర్ ఆఫీసర్ జి.రాము,జూనియర్ ఆఫీసర్ ఎంఎ అసీవుద్దీన్, గోల్డ్ అప్రైజర్ గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లావత్ తండాలో ఇండ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ పరిశీలన

- ఇందిరమ్మ ఇండ్ల పనులపై పురోగతి సమీక్ష..
- గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశం.
- పనుల్లో నాణ్యత పాటించాలన్న కలెక్టర్ సూచన
- గడువులోగా ఇండ్లు పూర్తి చేయాలని హెచ్చరిక.
- హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోతో కలిసి సమీక్ష.





**తిరుమలాయపాలెం,ప్రజావాణి, మార్చి 26:**తిరుమలాయపాలెం మండలం, ఇస్లావత్ తండాలో ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద జరుగుతున్న గృహ నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ శాఖ డీఈ కొర్ర జగ్రామ్, ఏఈ నవ్య , మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ లతో కలిసి పనుల స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పనుల్లో నాణ్యతను కచ్చితంగా పాటించాలని, ఆలస్యం లేకుండా గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.అలాగే నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న గృహ పథక ప్రయోజనాలు సమర్థవంతంగా చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.


# ఐటి శాఖ మంత్రి గారు మా గోడు వినండి



**సిరిపురం. మన ప్రజావాణి.** మంతని మండలం సిరిపురం గ్రామంలోని నూతనంగా సెనగోగుప్రేయర్ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం బోధకుడు లక్ష్మీనారాయణ గారి మందిర నిర్మాణం కోసం ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారికి తమ గోడు విన్నవించుకున్నాడు గ్రామంలో గత 20 సంవత్సరముల నుండి శనగోగు ప్రార్థన మందిరం ద్వారా ప్రార్థనలు జరుపుకుంటున్నాం ప్రార్థన మందిరం శిథిలావస్థలో ఉంది మందిరం నిర్మాణం కోసం చుట్టూ ప్రహార గోడ కొరకు 20 లక్షల రూపాయలు మా మందిరముకు మంజూరు చేయగలరని ఐటీ శాఖ మంత్రిని కోరుతున్నాం

# మున్సిపల్ కమిషనర్లతో బడ్జెట్ పై అదనపు కలెక్టర్ సమీక్ష...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 26:**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ. భాస్కర్ రావు జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల మున్సిపల్ కమిషనర్లతో బడ్జెట్ పై గురువారం రోజు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేకంగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ కు , అభి వృద్ధి పనులు , నిర్వహణ పనులు , వేతనాలకు తదితర ఇతర అంశాలన్నింటికీ బడ్జెట్ను కేటాయించాలని , అంతే కాకుండా జిల్లాలోని అన్ని పురపాలక సంఘాలలో కౌన్సిల్ ను సంప్రదించి ఇట్టి బడ్జెట్ సమావేశాలను నిర్వహించి ఉన్నతాధి కారులకు తగు నివేదికలు పంపియవలసిందిగా అందరు కమిషనర్లను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పురపాలక సంఘ కమిషనర్లు , మేనేజర్లు , అకౌంటెంట్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# క్యాన్సర్ ను ముందే గుర్తిస్తే నివారణ సులభం..

- సుమారు 300ల మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు..
- ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం..



**ప్రజావాణి మార్చి 26,సూర్యాపేట:** క్యాన్సర్ ను తొలిదశలో గుర్తిస్తే నివారణ సులభమని అలా గుర్తించేందుకు వీలుగా కీ.శే.కొంగరి భవాని, ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత కొల్లు మధుసూదన్ రావు, కొంగర భవాని ట్రస్టు చైర్మన్ కొంగర రామచంద్రరావులు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ఎంఎస్ఆర్ కిడ్జ్ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో క్యాన్సర్ అనేది ప్రతి ఒక్కరిలో ప్రమాదకరంగా మారిందని దీన్ని త్వరగా గుర్తించకపోవడం, చివరి దశల్లో గుర్తించడంతో రోగ నిరోధక శక్తి తగ్గి చికిత్స చేసినా ప్రయోజనం లేకుండా ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. తొలి దశలో క్యాన్సర్ ను గుర్తించగలిగితే చికిత్స సులభమై ప్రాణాపాయం నుంచి భయటపడవచ్చున్నారు. అలాంటి క్యాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి హెచ్ ఓడి క్రిష్ణప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ కు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అనుమానస్పదమైన గడ్డలు, మానని పుండు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ లక్షణాలు త్వరగా కనిపించవని ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకుంటే ముందుగా క్యాన్సర్ ను గుర్తిస్తే తక్కువ ఖర్చుతో చికిత్స పొంది ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చన్నారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 200ల మందితో పాటు మరో 100మందికి మొత్తం 300ల మంది వరకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాసరావు, చేతన ఫౌండేషన్ చైర్మన్ సీతారామయ్య, డాక్టర్లు రవిశంకర్, శైలజ, మాన్విత, రేడియాలజిస్ట్ ప్రభాకర్ నర్సింగ్,టెక్నీషియన్ సిబ్బందితో పాటు సూర్యాపేట చందన నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో శ్రీరామ నవమి వేడుకలు

- పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా ఏర్పాటు







**సిరిసిల్ల /ప్రజావాణి :**అశోక్ నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో "స్పోర్ట్స్ మీట్" కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని లవకుశ, హనుమాన్, శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతాదేవి వేషధారణలతో ఆకట్టుకున్నారు. సీతారాముల విశిష్టత గురించి విద్యార్థులకు వివరణ ఇచ్చి, ఆధ్యాత్మిక విలువలను తెలియజేశారు. స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పదవ తరగతి విద్యార్థుల విడ్కోలు కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు





**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) కలెక్టరేట్ మార్చి 26 :**గురువారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఉదయ సముద్రం మాధ ఎడవల్లి శివన్నగూడెం అంబ భవాని డిండి నక్కలగండి ఏకేబియర్ పెండ్లిపాకల చింతచెట్టు తండా తదితర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి మరియు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు ప్రాజెక్టుల వారీగా పురోగతిని సమీక్షిస్తు భూసేకరణ పునరావాసం (ఆర్‌డిఆర్)పరిహారం చెల్లింపుల అంశాల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు భూసేకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించి రైతులకు సమయానికి పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు ప్రాజెక్టులు పూర్తయితే వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుతుందని తెలిపారు ఆర్‌డిఆర్ కాలనీల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని పునరావాసం పొందిన కుటుంబాలకు అవసరమైన అన్ని సదుపాయాలు అందించాలన్నారు విభాగాల మధ్య సమన్వయం పెంపొందించి పనులను వేగవంతం చేయాలని చెప్పారు ప్రతి వారం పురోగతి నివేదికను సమర్పించాలని నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తిచేయాలని అన్నారు ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి చండూరు ఆర్డీవో శ్రీదేవి దేవరకొండ ఆర్డిఓ రమణా రెడ్డి ఇతర అధికారులు ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు

# మున్సిపల్ పరిధిలోని బాలికల పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట మార్చి 26( ప్రజావాణి) :**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న సైన్స్ ప్రాజెక్టులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ వారి ప్రతిభను అభినందించారు భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరింత ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు పాఠశాల అభివృద్ధికి మున్సిపల్ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళల అందుబాటులో ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగూరి సురేష్,ప్రధానోపాధ్యాలు సుధాకర్,అధ్యాపకులు కందాల రాము, గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం వ్యర్థాలు కాదట... ఆ స్పిరిట్ తో ఏం తయారు

# "అవుతాయో మరి"..?

- చిరుధాన్యాల ప్రాసెస్ మద్యం తయారీకి ఉపయోగించే స్పిరిట్ కోసం(కాదా..?
- ఆ ప్లాంట్లో స్పిరిట్ తో లిక్కర్ తయారీ "ఒట్టిదేనా"...!
- పైగా బయో ప్లాంట్ లో చిరుధాన్యాల ప్రాసెస్ తర్వాత బైప్రొ ప్డక్ట్ అట..

పాల డైరీలకు సఫరా చేయట్లేదట..!

- కానీ రైతులు కొనుగోలు చేస్తున్నారు అంటూ గండేపల్లి అడ్మినిస్ట్రేటివ్ హెచ్ ఆర్ శ్రీనివాస్ వివరణ
- ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు సరే.. పాల డైరీలకు.. చేపల చెరువులకు దర్జాగా తరలింపు తగునా..?
- వార్త కథనాలకు సమాచారం ఇవ్వరట.. కానీ ఆర్టిఏ వేయాలట..
- అక్రమ దందా నిబంధనల ఉల్లంఘన పై ప్రశ్నిస్తే.. ఏ ప్రాంతం మీది అంటూ ప్రశ్నిస్తున్న సెంతని అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్ బాధ్యులు
- కూటమి ప్రభుత్వంలోనూ దర్జాగా "నిబంధనల" ఉల్లంఘనలు...
- దర్జాగా చేపల చెరువులు పాల డైరీలకు వ్యర్థాలను తరలిస్తున్న పట్టించుకోని యంత్రాంగాలు
- జాడాజవాబు లేని... కనుచూపుమేరలో కనిపించని రోడ్డు రవాణా పొల్యూషన్ రెవెన్యూ ప్రజా ఆరోగ్య శాఖ శాఖలు
- ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో విచ్చలవిడిగా రవాణా లక్షల్లో అక్రమ ఆర్జన
- నాటి ప్రభుత్వంలో అంతే... నేటి కూటమి ప్రభుత్వంలో కూడా ఇంతేనా..!
- ఇంతకీ..చేపల చెరువులకు పాల డైరీలకు తరలించవచ్చా..?
- ఆంధ్ర తెలంగాణ ప్రజల మెదళ్లను తొలుస్తున్న ప్రశ్నలు ఎన్నో

**మన సమగ్ర ప్రజావాణి నిఘా విభాగం..4**





లిక్కర్ తయారీ కి కార్పొరేట్ సంస్థకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు సరేగాని.. ఉత్పత్తులు తయారైన తర్వాత మిగిలిన వ్యర్థాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సి ఉన్న లావాపేక్ష కాంక్షతో కార్పొరేట్ శక్తులు ప్రజల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి లక్షలాది రూపాయల వ్యాపారం నిర్వహిస్తూ ఆంధ్రా ప్రాంతంలో పురుడు పోసుకొని తెలంగాణలోని పలు జిల్లాలకు మద్యం వ్యర్థాలను బయో ప్రోడక్ట్ పేరుతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని పల్లెలు పట్నాలకు ప్రధానంగా నిర్వహకులకు పశువులకు ఫీడుగా మరియు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని చేపల చెరువులకు గుంటలకు డీసీఎంలు లారీలు టాటా ఏసీల ద్వారా మద్యం వ్యర్థాలను విచ్చలవిడిగా బహిరంగంగా తరలిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని గుల్ల చేస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు భిన్నంగా వ్యవహరిస్తూ లక్షలాది రూపాయలు కొల్లగొడుతున్న ఓ బడా కార్పొరేట్ మద్యం తయారీ సంస్థ పై ఇటీవల మన సమగ్ర ప్రజావాణి సంచలన సమగ్ర కథనాలు అందిస్తున్న సంగతి ఉమ్మడి రాష్ట్ర అధికార యంత్రాంగాలకు ప్రజలకు పాఠకులకు తెలిసిందే. ప్రధానంగా ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి లోని సెంతని సంస్థ లోని ప్లాంట్లో మద్యం తయారు చేసే స్పిరిట్ తయారీకి చిరుధాన్యాల ప్రాసెస్ చేస్తారని అనంతరం విడుదల అయ్యే ఆ వ్యర్థాలను సంస్థ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉమ్మడి రాష్ట్రంలోని చేపల చెరువులకు పాల డైరీలకు (పశువుల యజమానులకు) గేదెలకు ఫీడుగా ఉపయోగించుకునేందుకు జోరుగా అమ్మకాలు సాగిస్తూ లక్షలాది రూపాయల వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వ లక్ష్యాలను దెబ్బతీస్తూ వ్యవహరిస్తున్న సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో అక్రమ వ్యాపారం ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ పల్లెలు పట్నాలలో విచ్చలవిడిగా సాగుతుందని అస్వస్థతకు గురైన పశువులు ఫీడ్గా తీసుకోవడం వలన పాలల్లో బ్యాక్టీరియాలువైరస్లు వృద్ధి చెంది పాల ఉత్పత్తులు సేవించిన వినియోగదారులు అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉండదని నిపుణులు వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాగా ఈ సంస్థలో బయో ప్రొడక్స్ యూనిట్ లో మూడు షిఫ్ట్ లో సుమారు ఆంధ్రప్రదేశ్ బీహార్ ఒరిస్సా ప్రాంతాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నట్లు తెలిసింది. లిక్కర్ తయారీ యూనిట్లో ఒక్కొక్క లైన్ కు 35 మంది చొప్పున విధులు నిర్వహిస్తారని 8 లైన్లలో ప్రస్తుతం నాలుగు లైన్లలో లిక్కర్ తయారవుతుందని అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. కాగా సంస్థలో పనిచేసే కార్మికులకు సరైన భద్రత కనీస వేతనాలు అందటం లేదని ఆరోపణ సైతం వినిపిస్తున్నాయి. ప్రధానంగా నందిగామ మండలం పెద్దవరం ఓ కార్పొరేట్ సంస్థ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అటవీ భూములు ఆక్రమించినట్లు పంట కాలువలు ఇతర సాగునీటి కాలువలు దర్జాగా కబ్జా గురి చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కంచికచర్ల మండలం గండేపల్లి బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుండి మద్యం వ్యర్థాలు దర్జాగా అక్రమ రవాణా పై సంబంధిత సంస్థ అడ్మినిస్ట్రేటివ్ హెచ్ఆర్ శ్రీనివాస్ ను మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ప్రతినిధి వివరణ కోరగా ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఉన్నాయని పాల కేంద్రాలకు బయో ప్రోడక్ట్ ( వ్యర్థాలను) సరఫరా చేయడం లేదని అంటూ సమాధానం ఇచ్చి పొల్యూషన్ బోర్డ్ ను సంప్రదించాలని ఆర్టిఏ వేస్తే వివరాలు ఇస్తాం ఎవరికి పడితే వారికి సమాచారం ఇవ్వలేమని ఇంతకీ మీది ఎక్కడ ఆంధ్రప్రదేశ్ నా తెలంగాణనా అంటూ ఎదురు ప్రశ్నించారు. విషయంపై ప్రజావాణి ప్రతినిధి జోక్యం చేసుకొని అక్రమ వ్యాపారం నిబంధనల ఉల్లంఘన పై ప్రశ్నించగా నీళ్లు మింగటం విశేషం. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపల చెరువులకు పాల డైరీలకు బయో ప్రోడక్ట్ పేరుతో అక్రమ రవాణా చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని గుల్ల చేస్తూ వ్యవహరిస్తున్న తీరుపై స్పందించి సమగ్ర విచారణ చేసి ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ప్రజలు నిపుణులు కోరుతున్నారు.


ప్రజావాణి తెలుగు డైలీ RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
Ph:9440032006
RAJANNA SIRICILLA | THURSDAY | 26.03.2026 | Volume : 01 | Issue : 79 | Pages : 08 | Cost : 2/-
మద్యం వ్యర్థాల దందాలలో వెలుగు చూస్తున్న
అవినీతి
జనరల్ న్యూస్

**మరికొన్ని వివరాలతో..**

**తరు వాయి భాగంలో వేచి చూడండి...!**

# మధిర బార్ అసోసియేషన్లో ఘన విజయం సాధించిన అభ్యర్థులు



**మధిర, మన సమగ్ర ప్రజావాణి మార్చి 26**

మధిర బార్ అసోసియేషన్ ఎన్నికలలో అభ్యర్థులు విజయం సాధించారు. అధ్యక్ష పదవికి చావలి రామరాజు , ఉపాధ్యక్ష పదవికి ఎస్. సునీత ప్రధాన కార్యదర్శిగా కె. జ్ఞానేశ్ ఎన్నికయ్యారు. అలాగే జాయింట్ సెక్రటరీగా కె. రమేష్ , కోశాధికారిగా తూములూరి సంధ్య , మహిళా ప్రతినిధిగా వి. మాధురి తేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారందరికీ న్యాయవాదుల తరఫున అభినందనలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో మధిర బార్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# శ్రీరామనవమి సందర్భంగా మధుర తండలో ఘనంగా వేడుకలు...

- సర్పంచ్ అనిత మోహన్ చాహన్ ఆధ్వర్యంలో..



కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని మధుర తండా లో శ్రీరామనవమి సందర్భంగా వేడుకలను గ్రామ సర్పంచ్ అనిత మోహన్ చవాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేవాలాల్ మందిరం నుండి ర్యాలీగా వెళ్లి సేవాలాల్ జెండాను సర్పంచ్, ఉప సర్పంచ్ తో కలిసి గ్రామస్తులు ఎగరవేయడం జరిగింది.. అలాగే శ్రీరామనవమి సందర్భంగా మహా అన్నదానం ఏర్పాటు చేశారు.. గ్రామంలో శ్రీరామనవమి రోజు సేవాలాల్ జెండాను ప్రతి ఏటా ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుందని సర్పంచ్ అనిత మోహన్ చాహన్ అన్నారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది..

# బస్వాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం..


- గ్రామ సర్పంచ్ రమణ సురేష్ గొండ ఆధ్వర్యంలో..




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 26:** జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం వి. రమణ సురేష్ సర్పంచ్ గారి అధ్యక్షతన సమావేశమై పలు అభివృద్ధి పనులపై ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది. సీసీ రోడ్లు. సీసీ డ్రైనేజీలు. గ్రావెలింగ్ వరకు. తాగునీటి. వీధి బల్బులు. ఇందిరమ్మ ఇండ్లు. తదితర వర్క్ లపై ఆమోదించి తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ. కార్యదర్శి. భారద్వాజ్. ఉప సర్పంచ్. బి. అనిల్ కుమార్. వార్డ్ సభ్యులు. రాధాబాయి. ఏ. శివాజీ పటేల్. కె. మల్లు కొండ. ఎల్. లక్ష్మీబాయి. షేక్. పర్వీన్. షేక్. నస్రిన్. ఎం.సంగ్రామ్. ఎం. రాజా బాయ్. బి. మహాదేవి. గ్రామపంచాయతీ. కారోబార్.ఎం. బంగారం.వాటర్ మాన్..బి వీరేశం. పారిశుద్ధ కార్మికుడు. యశ్వంత్ పాల్గొన్నారు.

# సీజన్ మధ్యలో బరిలోకి దిగుతా...

● కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెల్లడి



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గుడ్ న్యూస్ చెప్పాడు. వెన్ను గాయంతో బాధపడుతున్న తాను వేగంగా కోలుకుంటున్నానని, సీజన్ మధ్యలో బరిలోకి దిగుతానని తెలిపాడు. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ సందర్భంగా వెన్ను గాయానికి గురైన ప్యాట్ కమిన్స్.. అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగానే అతను ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కూడా ఆడలేదు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. అతని గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ బాధ్యతలను ఇషాన్ కిషన్‌కు అప్పగించారు. గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరమైనా.. ప్యాట్ కమిన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసాడు. గాయంతో ఇబ్బంది పడుతున్నా జట్టుతో కలిసి అతను ప్రయాణించనున్నాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో కమిన్స్ పాల్గొన్నాడు. వార్మప్‌లు, ఫీల్డింగ్, క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశాడు. తక్కువ రనప్‌తో ఖాళీ నెట్స్‌లో కొన్ని బంతులు కూడా బౌలింగ్ చేశాడు.తాజాగా టీమ్ సోషల్ మీడియా టీమ్‌తో మాట్లాడిన కమిన్స్.. తాను కోలుకుంటున్నానని.. సీజన్ మధ్యలో జట్టుకు అందుబాటులోకి వస్తానని చెప్పాడు.

# చరిత్ర సృష్టించనున్న భువనేశ్వర్ కుమార్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుస్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్.. సరికొత్త చరిత్రను లిఖించేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా తన పాత జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ రెండు వికెట్లు తీస్తే వరల్డ్ రికార్డ్ నమోదు చేయనున్నాడు. ఐపీఎల్ కెరీర్‌లోనే 200 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా చరిత్రకెక్కనున్నాడు. ఇప్పటివరకు 190 మ్యాచులు ఆడిన ఈ ఆర్‌సీబీ స్వింగ్ కింగ్ 27.33 సగటుతో 198 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండు ఐదు వికెట్ల ప్రదర్శనలు, రెండు నాలుగు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మాత్రమే అతని కంటే ముందున్నాడు. అత్యధిక ఐపీఎల్ వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువనేశ్వర్ కుమార్ తర్వాత ముంబై ఇండియన్స్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడు. అతను 145 మ్యాచుల్లో 22.02 సగటుతో 183 వికెట్లు తీశాడు. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ డ్వేన్ బ్రావో 161 మ్యాచుల్లో 183 వికెట్లతో బుమ్రా సరసన నిలిచాడు. ఈ సీజన్‌లో బుమ్రా 200 వికెట్ల మైలురాయి అందుకునే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో భువనేశ్వర్ కుమార్‌ను ఆర్‌సీబీ రూ.10.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. వేలంలో లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లతో పోటీపడి మరి కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో 14 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లతో ఆర్‌సీబీ విజయంలో భువీ కీలక పాత్ర పోషించాడు. ఆర్‌సీబీ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌కు కొత్త బంతితో అద్భుతమైన రికార్డు ఉంది. పవర్‌ప్లే ఓవర్లలో అతను అత్యధికంగా 79 ఐపీఎల్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ మాత్రమే ఈ భారత వెటరన్‌కు దగ్గరగా ఉన్నాడు. పవర్‌ప్లేలో తీసిన మొత్తం 79 వికెట్లలో 29 వికెట్లను ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే పడగొట్టడం అతని ప్రత్యేకత. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన గత మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 43 పరుగులిచ్చి ఒకే వికెట్ తీసాడు. ట్రావిస్ హెడ్ మాత్రమే ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 94 పరుగులతో అజేయంగా నిలిచాడు.



# మరో టైటిల్‌పై సన్‌రైజర్స్ గురి

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో టైటిల్‌పై గురిపెట్టింది. చివరగా ఆరెంజ్ ఆర్మీ డేవిడ్ వార్నర్ సారథ్యంలో 2016లో టైటిల్ అందుకుంది. ఆ తర్వాత 2018, 2024 సీజన్లలో ఫైనల్ చేరినా విజేతగా నిలవలేకపోయింది. గతేడాది పేలవ ప్రదర్శనతో ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సారైనా మెరుగైన ప్రదర్శన చేసి టైటిల్ అందుకోవాలనే కసితో ఉంది. అయితే ఫిట్‌నెస్ సమస్యలతో ప్యాట్ కమిన్స్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం జట్టుకు గట్టి ఎదురుదెబ్బ. విధ్వంసకర బ్యాటర్లతో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా బౌలింగ్ విభాగం బలహీనంగా ఉంది. ప్యాట్ కమిన్స్ లేని లోటును తీర్చే బౌలర్ ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అంతేకాకుండా వేలంలోకి వదిలేసిన మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేసే బౌలర్ ఎవరూ జట్టులో కనిపించడం లేదు. దాంతోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 250ం పరుగులు చేసినా మ్యాచ్ గెలవలేదని ఆకాశ్ చోప్రా వంటి విశ్లేషకులు బల్ల గుద్ది చెబుతున్నారు. విధ్వంసకర బ్యాటర్లు జట్టులో ఉన్నా.. దూకుడుగా ఆడి ఆల్‌టైమ్ రికార్డు స్కోర్లు నమోదు చేసినా.. జట్టు గెలుస్తుందా? అంటే చెప్పలేని పరిస్థితి నెలకొంది. గత సీజన్‌లోనూ పేలవ బౌలింగ్ సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ప్రాక్టీస్‌లో ఆరెంజ్ ఆర్మీ విధ్వంసకర బ్యాటర్లే దూకుడుగా ఆడి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారనే వాదన కూడా ఉంది. ఈ క్రమంలోనే దూకుడే జట్టుకు బలం, బలహీనతగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


గత సీజన్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్లాట్ పిచ్‌లపై ఆడిన మ్యాచ్‌ల్లో గెలవగా.. స్లో వికెట్స్‌పై ఓటమిపాలైంది. కాస్త నెమ్మదిగా ఉన్న పిచ్‌పై సన్‌రైజర్స్ బ్యాటర్లు తేలిపోతుండగా..

బౌలర్లు పూర్తిగా చేతులెత్తేస్తున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకే సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బౌలర్లను కొనుగోలు చేసింది. స్మరణ్ రవిచంద్రన్, హర్ష్ దూబె, శివాంగ్ కుమార్, ప్రఫుల్ హింగె, శివమ్ మావి, సకిబ్ హుస్సేన్, క్రైనిస్ ఫులెట్రా అనే బౌలర్లను కొనుగోలు చేసింది.

అయితే ఇందులో మెజార్టీ ఆటగాళ్లకు ఐపీఎల్ ఆడిన అనుభవం లేదు. వీళ్లలో ఏ ఇద్దరు అసాధారణ ప్రదర్శన కనబర్చినా సన్‌రైజర్స్ బౌలింగ్ కష్టాలు తీరుతాయి. లేదంటే జట్టు మరోసారి ప్లే ఆఫ్స్ చేరకుండా అస్సాం ట్రైన్ ఎక్కాల్సిందే.

## పాకిస్థాన్ ఆటగాళ్లపై

# వార్నర్ ఆగ్రహం



పాకిస్థాన్ ఆటగాళ్లపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ ప్రీమియం ఆటగాళ్లకు కనీస ఇంగిత జ్ఞానం లేదని, ప్రెస్‌మీట్‌లో ఎలా ఉండాలో కూడా తెలియదని అసహనం వ్యక్తం చేశాడు.పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డేవిడ్ వార్నర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) 2026 సీజన్‌కు నేడు తెరలేవనుంది. ఈ క్రమంలో బుధవారం లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో కెప్టెన్ల రౌండ్ టేబుల్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ టోర్నీలో కరాచీ కింగ్స్‌కు సారథ్యం వహిస్తున్న డేవిడ్ వార్నర్.. పాక్ ఆటగాళ్ల తీరును తప్పుబడుతూ అసహనం వ్యక్తం చేశాడు.ప్రెస్ మీట్‌లో వార్నర్ తన జట్టు వ్యూహాల గురించి సీరియస్‌గా వివరిస్తుండగా.. పక్కనే కూర్చున్న ఇతర జట్ల కెప్టెన్లు షాహీన్ అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్, సౌద్ షకీల్ ఒకరిపై ఒకరు జోకులు పేల్చుకుంటూ నవ్వుకున్నారు. వార్నర్ చెప్పే మాటలను పట్టించుకోలేదు. దాంతో అతను తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. 'అసలు ఇక్కడ ఏం జరుగుతోంది? ఇలా అడుగుతున్నందుకు క్షమించండి. ఇక్కడ కొంతమంది స్కూల్ పిల్లల్లా ప్రవర్తిస్తున్నారు. వీళ్లు తమను తాము ప్రీమియం ప్లేయర్స్ అని పిలుచుకుంటున్నారు. కానీ వీరి ప్రవర్తన మాత్రం చిన్న పిల్లల కంటే అధ్వాన్నంగా ఉంది. ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఎలా ప్రవర్తించాలో కూడా వీరికి తెలియదా?'అని మండిపడ్డాడు.డేవిడ్ వార్నర్ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. వార్నర్‌ను కొందరు తప్పుబడుతుంటే మరికొందరు సమర్థిస్తున్నారు. అంతర్జాతీయ ప్రెస్ మీట్స్‌లో ప్రొఫెషనలిజం ఉండాల్సిందేనని వార్నర్‌కు మద్దతు తెలుపుతున్నారు.

# ఐపీఎల్ మ్యాచ్ టిక్కెట్ల బ్లాక్ దందా..

● కర్ణాటక ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు




ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌కు ముందే బెంగళూరులో టికెట్ల లొల్లి మొదలైంది. మార్చి 28న స్థానిక చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల పంపిణీ వ్యవహారం ఇప్పుడు కర్ణాటకలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. మ్యాచ్ చూసేందుకు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత పాస్‌లు లేదా వీఐపీ టికెట్లు ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయానంద కాశప్పనవర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వ స్థలంలో స్టేడియం నిర్మించుకుని, ప్రభుత్వం నుంచి అన్ని రకాల మౌలిక సదుపాయాలు, ఇతర సహకారాలు పొందుతున్న కేఎస్‌సీఏ కనీసం ప్రజాప్రతినిధులను గౌరవించడం లేదని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేల కుటుంబాలకు కనీస ప్రాధాన్యం ఇవ్వకపోవడం దారుణమంటూ ఆయన బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. మార్చి 28న జరిగే తొలి మ్యాచ్ కోసం మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ఎలాంటి టికెట్లు కేటాయించలేదని కాశప్పనవర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సౌకర్యాలు వాడుకుంటూనే తమను కేఎస్‌సీఏ అధికారులు అవమానిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన తాము సామాన్యుల్లా క్యూలైన్లలో నిలబడి టికెట్లు కొనుగోలు చేయలేమని తేల్చి చెప్పారు. కాబట్టి ప్రొటోకాల్ ప్రకారం ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం ఐదు వీఐపీ టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వీఐపీల హోదాను దృష్టిలో ఉంచుకుని క్రికెట్ అసోసియేషన్ తగిన విధంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. కేవలం వీఐపీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, టికెట్ల విక్రయాల్లో కేఎస్‌సీఏ భారీ అక్రమాలకు పాల్పడుతోందని ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు. బ్లాక్ మార్కెట్‌లో టికెట్లను యథేచ్ఛగా అమ్ముకుంటున్నారని విమర్శించారు. అధికారికంగా రూ.5 వేల ధర ఉన్న టికెట్‌ను రూ.35 వేలకు అక్రమంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే టికెట్లు అన్నీ అమ్ముడైపోయినట్లు చూపిస్తున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలతో ఈ వివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. మరోవైపు సామాన్య క్రికెట్ అభిమానులు సైతం టికెట్ల విక్రయాల్లో పారదర్శకత లోపించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ఆన్‌లైన్‌లో వేచి చూసినా టికెట్లు దొరకడం లేదని ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసలు టికెట్లు ఎవరికి అమ్ముతున్నారో క్రికెట్ బోర్డు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఎమ్మెల్యే చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు, బ్లాక్ మార్కెటింగ్ విమర్శలపై కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

# టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే నా లక్ష్యం

● ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ పృథ్వీ షా వ్యాఖ్యలు



టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే తన లక్ష్యమని ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ పృథ్వీ షా అన్నాడు. అందుకోసం ఎంతకైనా తెగిస్తానని, 200 శాతం కష్టపడుతానని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచిన పృథ్వీ షాను ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కనుకరించి రూ.75 లక్షల కనీస ధరతో కొనుగోలు చేసింది.అతనికి తుది జట్టులో చోటు దక్కుతుందా? లేదా?అనేది గ్యారెంటీ లేదు. ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో ఓ వార్తా ఏజెన్సీతో మాట్లాడిన పృథ్వీ షా.. టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే తన ఏకైక లక్ష్యమని చెప్పాడు. 'టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడం కోసం నేను ఇంకా క్రికెట్ ఆడుతున్నాను. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. అందుకోసం నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ కష్టపడుతున్నాను. వాస్తవానికి ఈ విషయం గురించి మాట్లాడటానికి నాకు ఇష్టం లేదు. కానీ భారత జట్టులోకి తిరిగి రావడానికి, ట్రోఫీని గెలవడానికి నా సాయశక్తులా ప్రయత్నిస్తాను. జట్టు విజయం కోసం 100 శాతం కాదు.. 200 శాతం కృషి చేస్తాను.గత కొన్నేళ్లుగా నేను ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాను. వాటన్నింటినీ నేను చిరనవ్వుతో స్వీకరించాను. నేను తిరిగి జట్టులోకి వచ్చినా.. అవన్నీ నా మనసులోనే ఉంటాయి. టీమిండియాలోకి రావాలంటే ఒకటే మార్గం. కష్టపడాలి.. సాయశక్తుల కృషి చేయాలి. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాలి.ఢిల్లీ క్యాపిటల్స్ తుది జట్టులో చోటు గురించి ఆలోచించడం లేదు. ఒకవేళ కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా బరిలోకి దిగితే.. అతనితో కలిసి ఎవరు ఆడినా బాగా ఆడాలి. నేనే ఓపెనింగ్ చేయాలని కోరుకోవడం లేదు. ఎవరు ఓపెనింగ్ చేసినా.. జట్టుకు విజయాన్ని అందించాలి.తుది జట్టులో ఖచ్చితంగా పోటీ ఉంది. మీరు రంజీ ట్రోఫీ ఆడినా.. ఐపీఎల్ , టీమిండియా, ఇండియా-ఏ తరఫున ఆడినా క్రికెట్‌లో పోటీ అనేది ఉంటుంది. ప్రస్తుతం 10 మంది ఓపెనర్లు ఉన్నారు. కాబట్టి పోటీ ఖచ్చితంగా ఉంటుంది.'అని పృథ్వీ షా చెప్పుకొచ్చాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి తారాజువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. టీమిండియా భవిష్యత్తు సారథి అవుతాడని ప్రశంసలు అందుకున్న ఈ ముంబై కుర్రాడు.. ప్రస్తుతం ఐపీఎల్‌లోనూ నిలదొక్కుకోలేకపోతున్నాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి.

ప్రజావాణి తెలుగు డైలీ



### పాక్‌పై దాడుల కథతో వివేక్ అగ్నిహోత్రి కొత్త సినిమా

## 'ఆపరేషన్ సిందూర్'




'ది కశ్మీర్ ఫైల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్టును ప్రకటించారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్‌తో చేతులు కలిపినట్లు ఆయన వెల్లడించారు. సరిహద్దు అవతల భారత సైన్యం నిర్వహించిన రహస్య సైనిక చర్యల ఆధారంగా ఈ చిత్రం ఉండబోతోందని తెలిపారు. ఈ సినిమా కథకు లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టినీ' ధిల్లాన్ రాసిన "ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్" అనే పుస్తకం ఆధారం. ఈ విషయాన్ని వివేక్ అగ్నిహోత్రి ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "ఉపఖండంలో భద్రతా నిర్వచనాన్ని మార్చేసి, పాకిస్థాన్ అణు బూటకాన్ని బట్టబయలు చేసిన కథ 'ఆపరేషన్ సిందూర్'. దీనికోసం నేను, భూషణ్ కుమార్ చేతులు కలిపాం" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కేవలం సంచలనం సృష్టించడానికి కాదని, వాస్తవాలను స్పష్టంగా సినిమా మాధ్యమం ద్వారా చెప్పడానికే ఈ సినిమా తీస్తున్నట్లు వివరించారు. పుస్తకంలోని వివరాల ప్రకారం 2025 ఏప్రిల్ లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం మేలో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఒక సైనిక చర్యను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల స్థావరాలపై భారత్ మిస్సైల్ దాడులు చేసింది. ఈ వాస్తవ ఘటనల ఆధారంగా భారత సాయుధ దళాలలోని పలు విభాగాల నుంచి సమాచారం సేకరించి, క్షేత్రస్థాయిలో విస్తృతమైన పరిశోధన చేసి ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఉపఖండ భద్రతా పరిణామాలను మార్చేసిన ఈ సైనిక వ్యూహాలను వెండితెరపై ఆవిష్కరించడమే ఈ సినిమా లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి స్పష్టం చేశారు.

## బాలకృష్ణకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్..

## ఢిల్లీ సీఎం చేతుల మీదుగా ప్రదానం

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అరుదైన గౌరవం అందుకున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమకు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు ప్రతిష్ఠాత్మక 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' (జీవితకాల సాఫల్య) పురస్కారం లభించింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ప్రారంభమైన 'అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఢిల్లీ (×ఖీఖీణ) 2026' వేడుకల్లో ఆయన ఈ అవార్డును స్వీకరించారు.

ఢిల్లీలోని భారత్ మండపంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలకృష్ణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బాలకృష్ణతో పాటు సీనియర్ నటి షర్మిలా ఠాగూర్, దివంగత నటుడు ధర్మేంద్రకు కూడా జీవితకాల సాఫల్య పురస్కారాలను ప్రకటించారు. ధర్మేంద్ర తరఫున ఆయన కుటుంబ సభ్యులు ఈ అవార్డును స్వీకరించారు. ఈ వేడుకలను ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మంత్రులు కపిల్ మిశ్రా, పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, నటీమణులు హేమమాలిని, కంగనా రనౌత్, షర్మిలా ఠాగూర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాలకృష్ణకు ఈ గౌరవం దక్కడం పట్ల ఆయన అభిమానులు, సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## గుండెలు పిండేసిన ప్రియాంక చోప్రా!

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కేవలం వెండితెరపైనే కాదు. నిజ జీవితంలోనూ ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంటారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు సామాన్య మధ్యతరగతి ప్రజల గుండెలను పిండేశాయి. సమాజంలో -విజయం- అనే పదానికి ఉన్న అర్థాన్ని ఆమె పూర్తిగా మార్చేసారు. ప్రతిరోజూ తమ ఇష్టం లేని పనిని కూడా బాధ్యత కోసం చేసేవారే అసలైన విజేతలని కొనియాడారు. -చాలా మందికి తాము చేసే ఉద్యోగాలంటే ఇష్టం ఉండదు. కానీ తమ కుటుంబాలను పోషించుకోవడానికి, పిల్లల భవిష్యత్తు కోసం, కడుపు నింపుకోవడం కోసం వారు ప్రతిరోజూ ఆ ఇష్టం లేని పనులకే వెళ్తుంటారు. అలాంటి వారు పడే కష్టం, వారు చూపే అంకితభావం నా దృష్టిలో అత్యంత గొప్ప విజయం అని పేర్కొన్నారు. కేవలం లక్ష్యాలను సాధించే వారు మాత్రమే విజేతలు కాదు. కడుపు నింపుకోవడానికి బాధ్యతలను మోసేవారు కూడా వీరులే అని పీసీ అభిప్రాయపడ్డారు. సాధారణంగా సెలబ్రిటీలు -మీకు నచ్చిన పనినే చేయండి.. అప్పుడే విజయం వస్తుంది- అని చెబుతుంటారు. కానీ ప్రియాంక మాత్రం చాలా మంది వాస్తవ జీవితాన్ని ప్రస్తావించారు. -ప్రతి ఒక్కరికీ తమకు నచ్చిన పని చేసే అవకాశం దొరకదు. ఇష్టం లేకపోయినా ముఖంపై చిరునవ్వుతో బాధ్యతను నెరవేర్చే వ్యక్తిలో ఉండే ఆత్మస్థైర్యం సామాన్యమైంది కాదు. ఆ పట్టుదలే వారిని నా దృష్టిలో ఒక సూపర్ హీరోని చేస్తుంది- అని చెప్పుకొచ్చారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ ఒత్తిడిలో ఉన్న యువత, ప్రియాంక మాటలతో ఎంతో ఊరట పొందుతున్నారు. ఒక స్టార్ హోదాలో ఉండి కూడా సామాన్యుల కష్టాలను, వారి జీవన పోరాటాన్ని ఇంత సున్నితంగా అర్థం చేసుకోవడం ప్రియాంకలోని మానవత్వాన్ని చాటి చెబుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు సక్సెస్ అనే మాటకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. కెరీర్ లో ఎత్తుపల్లాలను చూసి కుంగిపోకుండా? కుటుంబాన్ని కాపాడుకోవడమే అతిపెద్ద లక్ష్యంగా పెట్టుకుని పోరాడే ప్రతి సామాన్యుడికి ఆమె మాటలు ఒక పెద్ద సెల్యూట్ లా నిలిచాయి.



## ప్రధాని మోదీపై 'కాంతార' నటుడు ఫైర్

అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇంధన కొరత నేపథ్యంలో దేశ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునివ్వడంపై 'కాంతార' నటుడు కిషోర్ సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడ్డారు. గత పదేళ్లలో దేశాన్ని కులమతాల వారీగా విడగొట్టి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని కలిసి ఉండాలని అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు.

దేశాన్ని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులుగా విడగొట్టి ప్రజల మధ్య ద్వేషాన్ని నింపిన తర్వాత, ఇప్పుడు విపత్తులు వస్తున్నాయని అందరినీ ఏకం కావాలని కోరడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. నోట్ల రద్దు, రఫేల్ ఒప్పందం, కరోనా లాక్‌డౌన్, అగ్నివీర్, వ్యవసాయ చట్టాల వంటి కీలక నిర్ణయాల సమయంలో ప్రజలను, ప్రతిపక్షాలను కనీసం సంప్రదించారా? అని నిలదీశారు. కరోనా సమయంలో సుమారు 50 లక్షల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం వారిని లెక్కలోకి తీసుకోలేదని కిషోర్ మండిపడ్డారు. ప్రజలు గొర్రెల మందలా చావడానికి సిద్ధంగా లేరని హెచ్చరించారు. మణిపూర్, కశ్మీర్, లడఖ్ సమస్యలపై ప్రధాని మౌనాన్ని ఆయన తప్పుబట్టారు.

యుద్ధ నేరాలకు పాల్పడుతున్న దేశాధినేతలను (ఇజ్రాయెల్) కౌగిలించుకునే ముందు ప్రజల అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నిస్తూ, ప్రధాని తీరును 'నాన్-బయోలాజికల్ మ్యాడ్నెస్' (అశాస్త్రీయమైన వెర్రితనం)గా అభివర్ణించారు. దేశ అత్యున్నత పదవికి గౌరవం ఇవ్వలేని వారు ఆ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.



## కరుప్పు.. సూర్య కమ్ బ్యాక్ పక్కా?

కోలీవుడ్ స్టార్ హీరోల్లో సూర్య స్టైల్ ప్రత్యేకం. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పూర్తి భిన్నంగా కథాబలమున్న సినిమాలతో పాటు సరికొత్త కథలు, క్యారెక్టర్లతో ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న సూర్య గత కొంత కాలంగా వరుస ఫ్లాపులు, డిజాస్టర్లతో సతమతమవుతూ రేసులో వెనబడిపోయారు. ఒక దశలో వరుస బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకున్న సూర్య ఇప్పుడు సరైన హిట్ల కోసం ఎదురు చూస్తున్నాడు. -జైభీమ్- తరువాత సూర్య హిట్టు మాట విని ఏళ్లు గడుస్తున్నాయి. సామాజిక సమస్య నేపథ్యంలో చేసిన -ఈటీ- ఫలితాన్ని ఇవ్వలేదు.

భారీ అంచనాలతో పాన్ ఇండియా వైడ్‌గా సంచలనాలు సృష్టించాలని చేసిన ఫాంటసీ యాక్షన్ మూవీ -కంగువా- బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచి షాక్ ఇచ్చింది. రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తే అందులో రూ.100 కోట్లు మాత్రమే తిరిగి రాబట్టి డిజాస్టర్‌గా బాప్ అనిపించుకుంది.

రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా చేసిన -రెట్రో- కూడా ఇదే ఫలితాన్ని అందించి సూర్యని ఆలోచనలో పడేసింది. దీంతో కంగారుపడిన సూర్య ఆలోచించి అడుగులు వేయడం మొదలు పెట్టారు.

సక్సెస్ కోసం ఆర్జే బాలాజీ చెప్పిన -కరుప్పు- కథని నమ్మి రూటెడ్ స్టోరీతో సినిమా చేశారు. త్రిష కథానాయికగా నటించిన ఈ మూవీ రిలీజ్‌కు రెడీ అయినా ప్రస్తుతం ఉన్న పోటీ దృష్ట్యా మేకర్స్ ఈ మూవీ రిలీజ్‌ని మే 14కు వాయిదా వేశారు. దీనితో పాటు తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరితో కలిసి తెలుగు స్ట్రెయిట్ ఫిల్మ్ -విశ్వనాథ్ అండ్ సన్స్- చేశారు.



## ఓవైపు కామెడీ.. ఓవైపు హారర్..

## ఆసక్తికరంగా 'రాకాస' ట్రైలర్

సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటిస్తున్న చిత్రం 'రాకాస'. హారర్ కామెడీ జోనర్‌లో ఈ సినిమాను మాసన శర్మ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన సినిమా టీజర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. ఓవైపు కామెడీతో నవ్వులు పూయిస్తూనే.. మరోవైపు హారర్‌తో భయపెడుతోంది ఈ సినిమా ట్రైలర్. ఇక ఈ సినిమాలో గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అనుదీప్ దేవ్ ఈ సినిమాకి సంగీతం అందించాడు. పింక్ ఎలిఫాంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల ఈ సినిమాని నిర్మించింది. ఈ సినిమా ఏప్రిల్ 3వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ని మీరు చూసేయండి...




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com